స్థాపితము 1926 రిజిస్టరు నెం. ఎ.92

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

సంపుటి: 14 సంచిక: 226 :: హైదరాబాద్, మంగళవారము 29 - 8 - 1961 :: 4 పేజీలు 7 నయాపైసలు

101505

మద్రాస్‌లో అణు విద్యుత్ కర్మాగారం

మద్రాస్, ఆగస్టు 28

మద్రాస్ రాష్ట్రములో అణు విద్యుచ్ఛక్తి కర్మాగార స్థాపన అవకాశాలను మద్రాసు ప్రభుత్వం పరిశీలిస్తున్నది. మద్రాసు శాసనసభలో అర్థికమంత్రి సి. సుబ్రహ్మణ్యం ఈ విషయాన్ని తెలిపారు.

ఈ ప్రాజెక్టుమగూర్చి ప్రాథమిక పరిశీలనలకై రాష్ట్ర మూడవ ప్రణాళికలో రు. 10 లక్షలు కేటాయించబడినవి.

కరాంజయ రిట్ పిటిషన్ త్రోసివేత

న్యూఢిల్లీ, ఆగస్టు 28

బ్లిట్జు సంపాదకుడు ఆర్. కె. కరాంజయ ఈ పత్రిక ఢిల్లీ విలేఖరి ఎ. రాఘవన్‌లు లోకసభ తమనుగూర్చి చేసిన నిర్ణయముపై సుప్రీం కోర్టుకు పెట్టుకున్న రిట్ పిటిషన్‌ను కొట్టివేయబడింది.

వీరిద్దరూ సభాహక్కులకు భంగము కలిగించారని లోకసభముందు హాజరయి క్షమాపణ చెప్పుకోవలసినదిగా స్పీకర్ ఆదేశించిన విషయము పత్రికా పాఠకులు ఎరుగుదురు.

వచ్చే ఎన్నికలలో ఏ పార్టీతోను కాంగ్రెస్ పొత్తుకు దిగదు

ప్రాయోపవేశ విరమణకై మాస్టర్ తారాసింగ్ కుప్రధాని నెహ్రూ విజ్ఞప్తి

పంజాబీ సూబా డిమాండు అవాంఛనీయమని స్పష్టీకరణ

ప్రాంతీయసంఘాలకు ఉప శాసనసభలస్థాయి కల్పించాలనడంకూడ ప్రమాదహేతువని వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 28

పంజాబీసూబా నిర్మాణావకాశాన్ని నేడు ప్రధాని శ్రీ నెహ్రూ పూర్తిగా త్రోసిపుచ్చారు. మాస్టర్ తారాసింగ్‌ను ప్రాయోపవేశం విరమించవలసిందిగా కూడా ఆయన విజ్ఞప్తి చేశారు. తనకూ సంత్ ఫతేసింగ్‌కు మధ్య జరిగిన చర్చల విషయమై నేడు లోకసభలో వివరిస్తూ ప్రధాని నెహ్రూ ప్రాంతీయ సంఘం కార్యక్రమాల్ని విచారింప జేయడానికి అవసరమైతే సిక్కులకు అన్యాయం జరుగుతున్నదన్న ఆరోపణపై కూడా పరిశీలన జరిపించడానికి తాను పూనుకోగలనన్నారు.

పంజాబీ సూబాకు బదులుగా ఈ విచారణ జరిపించే పూనికను ప్రధాని నెహ్రూ యిదివరకే ప్రతిపాదించి ఉన్నారు.

సిద్ధాంతరీత్యానే కాక అమలు పరిచిన వాతావరణం దృష్ట్యా కూడా ప్రమాదకారిగా తోస్తున్నందున పంజాబీ సూబా ప్రతిపాదనకు తానుఅంగీకరించజాలక పోతున్నానని ప్రధాని నెహ్రూ లోకసభలో స్పష్టపరిచారు. పైగా పంజాబీసూబాకోసం ప్రాయోపవేశాలకు దిగి ప్రభుత్వంమీద ఒత్తిడి తేబూనడం అవాంఛనీయము, ప్రమాదకరమూ కూడా. ప్రజాస్వామ్య దృక్పథానికి పార్లమెంటరీ విధానానికి యీ పద్ధతి విరుద్ధం. ఇలాంటి ప్రాయోపవేశాలూ ఒత్తిడులూ క్రమముగా దేశంలో ప్రజాస్వామ్య విధానాన్ని బలహీనపరిచి తద్వారా తదితర తీవ్ర క్లిష్ట సమస్యలకు దారితీస్తాయని ప్రధాని నెహ్రూ అన్నారు.

పంజాబీరాష్ట్ర నిర్మాణానికై ప్రతిపాదించబడుతున్న డిమాండు మతతత్వప్రాతిపదికతో కూడి ఉన్నదని కూడా ప్రధాని నెహ్రూ అభిప్రాయము వెల్లడించారు.

ప్రస్తుతముపంజాబురాష్ట్రాన్ని ఏవిధముగా విభజించినా దేశస్తులందరకూ ప్రమాదకారి అవుతుందని దేశప్రగతికి ఆటంకముగా పరిణమిస్తుందని శ్రీ నెహ్రూ అన్నారు. దేశములో కెల్ల అత్యధిక వైభవోపేత రాష్ట్రముగా పంజాబు ఖ్యాతికాంచింది, పంజాబులో తలసరి ఆదాయం భారత దేశములోని ఇతర ప్రాంతాలన్నింటికన్న ఎక్కువ. ఇటువంటి రాష్ట్రము విభజనవల్ల ప్రగతి మార్గము కుంటుపడుతుందని శ్రీ నెహ్రూ హెచ్చరించారు.

అసలు ఎప్పుడయినా సరే పంజాబీ సూబా ఏర్పాటు అవాంఛనీయమే. ఇప్పటి వాతావరణములో అది మరీ అవాంఛనీయము. మూడో ప్రణాళిక ప్రారంభమైన యీ తరుణములో పంజాబీసూబా ఏర్పాటే జరిగితే పంజాబ్ రాష్ట్రానికి కోలుకోలేని దెబ్బతగులుతుంది. దీనికి తట్టుకోవాలంటే ఎన్నోసంవత్సరాలు పడుతుంది అని నెహ్రూ పేర్కొన్నారు.

పంజాబీ సూబాయే నిస్సందేహంగా ఏర్పడితే అది యావద్భారతంలోను అతి చిన్న రాష్ట్రమవుతుంది. దానికి ఆర్థికస్థిరత్వం ఉండలేదని నెహ్రూ తెలిపారు.

భారతదేశంలోని ఏ ఇతర రాష్ట్రానికి లేని సమగ్రస్థితి పంజాబ్ రాష్ట్రానికి ఉంది. సాంఘికంగా ఆర్థికంగా కూడా పంజాబ్ విభజన విషాదకరమే. భాషా విషయకంగా పంజాబు నష్టపోతుంది. అంతేకాదు విశాలదృక్పథంకలిగి ఉండి దేశం నలుమూలలాస్థిరపడిన సిక్కులు ప్రత్యేకంగా నష్టపోతారు అని శ్రీ నెహ్రూ వివరించారు.

ఇటీవల తనతో చర్చలు జరిపినప్పుడు అకాలీ ప్రస్తుతాధ్యక్షుడు సంత్ ఫతేసింగ్ ప్రాంతీయసంఘాలకుశాసనని ర్మాణాధికారాలు కూడా ఇచ్చి వాటిని ఉప శాసనసభల స్థాయికి పెంచాలని ఒకసూచన చేసినట్లు శ్రీ నెహ్రూ పేర్కొన్నారు.

(చివరిపేజీ చూడుడు)

నేడే లోకసభముందు కరాంజయ హాజరు

స్పీకర్ ఆదేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 28

ఆగస్టు 29న లోకసభ బార్ ముందు బ్లిట్జ్ సంపాదకుడు ఆర్.కె. కరాంజయ హాజరు కావాలని నేడు లోకసభ ఆదేశించింది.

సభముందు హాజరు కావడానికి మరో పక్షం రోజుల గడువు ఇవ్వాలినదిగా కరాంజయ చేసుకున్న అభ్యర్థనసభచే త్రోసివేయబడిన తర్వాత ఈ నిర్ణయం తీసుకోబడింది.

పంజాబీ సూబా సమస్య

తారాసింగును రక్షించాలని నగర సభలో విజ్ఞప్తి

హైద్రాబాద్, ఆగస్టు 28

నిరశనదీక్షలో ఉన్న అకాలీనాయకుడు మాస్టర్ తారాసింగ్ ప్రాణాన్ని కాపాడటానికి భారత ప్రభుత్వము ఖ్యంగా ప్రధాని నెహ్రూ మార్గాన్ని అన్వేషించాలని కోరుతూ నేటి సాయంత్రం ప్రజాపగిర్జి కోఠీలో జరిగిన సభలో అభ్యర్థించబడింది. ఈ సభకు శ్రీ శ్యామసుందర్ అధ్యక్షత వహించాడు. ఈ సందర్భంగా ఒక తీర్మానం గూడా ఆమోదింపబడింది. దీనిలో గౌతు లచ్చన్న, మఖ్దూమ్ మొహియుద్దీన్ రాజబహద్దుర్ గౌడ్ మరి కొందరు నాయకులు ప్రసంగించారు.

ఆబ్కారీ కాంట్రాక్టర్ల నుండి ఆక్ట్రాయి బకాయా

రు. 2 లక్షల 92 వేలని వెల్లడి

హైద్రాబాదు, ఆగస్టు 28

గ్రేటర్ హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సమావేశంలో ప్రశ్నోత్తరాల సమయమందు మున్సిపల్ కమిషనర్ ఒక ప్రశ్నకు జవాబిస్తూ 1959 ఆగస్టు 18 వ తేదిన కోర్టు స్టేఆర్డర్ ఇచ్చినప్పటినుండి ఆబ్కారీ కంట్రాక్టర్లనుండి నగరంలోకి దిగుమతి చేసే కల్లుపై రు. 292569 ఆక్ట్రాయి పన్ను బకాయాగా ఉన్నదని తెలిపారు. ఇంకా వీరు ఈ దిగువ సమాచారాన్ని గూడా ఇచ్చారు:— కమాటీలు జవానులు మెహతర్‌లకు సంబంధించిన కొన్ని ఉద్యోగాలు మున్సిపాలిటీలో ఖాళీగా ఉన్నాయి. కార్పొరేషన్‌కు పెట్టుకునే దరఖాస్తులపై స్టాంపు అంటించవలసిన అవసరంలేదు.

నగరంలో 68 శ్మశాన వాటికలు ఉన్నాయి.

సాంకేతిక సహకార శిక్షణ సంస్థ

అధ్యాపకుల శిక్షణ కార్యక్రమం

న్యూఢిల్లీ, ఆగస్టు 28

1961 వ సంవత్సరపు సాంకేతిక సహకార సంస్థ అధ్యాపకుల శిక్షణ కార్యక్రమము క్రింద శిక్షణ నిమిత్తం ఆగస్టు మధ్యలో 35 మంది అధ్యాపకులు అమెరికాకు బయలుదేరి వెళ్ళారు. ఈ అధ్యాపకులలో ఈ క్రిందివారు ఉన్నారు.

రావు పి.వి. (సివిలు ఇంజనీరింగు), శాస్త్రి జి.ఆర్. (ఎలక్ట్రికల్ ఇంజనీరింగు), రావు, వి.ఏ. (ఎలక్ట్రికల్ ఇంజనీరింగు), మూర్తి బి.ఎస్. (మెకానికల్ ఇంజనీరింగు), రావు, జె.వి. (సివిలు ఇంజనీరింగు), రావు సి.ఆర్.కె. (సివిలు ఇంజనీరింగు).

త్రివేంద్రమ్, ఆగస్టు 28

ఆగస్టు 28న త్రిచూర్ సమీపంలో జరిగిన బస్సు ప్రమాదంపై విచారణ జరిపించుటకు కేరళ ప్రభుత్వం నిర్ణయించినది.

చరిత్రసైన్సు తెలుగు-ఉర్దూ అకాడమీ క్రొత్త ప్రచురణలను ఈ నెల 28న ఉత్తరప్రదేశ్ గవర్నర్ డాక్టరు బి. రామకృష్ణారావుగారు ఆవిష్కరించారు.



కేంద్ర రక్షణశాఖమంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ సికింద్రాబాదు పరేడ్ గ్రౌండ్స్‌లో ఆంధ్రప్రదేశ్ ఎన్. సి. సి. 12 సర్కిల్ కెడెట్ కోర్‌ను ఈ నెల 27న తనఖ చేస్తున్నదృశ్యం.

పశ్చిమ జర్మనీ-బెర్లిన్ సంబంధాలు

ఇంతకు ముందువలెనే యుండాలని ప్రధాని శ్రీ నెహ్రూ ఉద్ఘాటన

న్యూఢిల్లీ, ఆగస్టు 28

పశ్చిమ జర్మనీనుండి బెర్లిన్‌కు యింతకుముందు వలెనే సంపూర్ణ సంబంధాలు వుండాలని నేడు రాజ్యసభలో ప్రధాని శ్రీనెహ్రూ ప్రకటించారు.

జర్మనీ సమస్యపై శ్రీ నెహ్రూ యింతకు క్రితం రాజ్యసభలో వెలిబుచ్చిన అభిప్రాయాలను ముఖ్యంగా విదేశాలు అపార్థం చేసుకున్నందున ఆయన తన అభిప్రాయాలను తిరిగి నేడు వివరించారు.

జర్మనీ సమస్యను శాంతియుతంగా పరిష్కరించేందుకై యిరువురు నాయకులూ సంభాషణలుప్రారంభించాలని, యెన్నో విషయాలు యిరు పక్షాలకు సంబంధించినవై యున్నందున ఒక నిర్ణయానికి రావడములో యిబ్బందేమీ యుండదని, యెట్టి పరిష్కారానికి ఉద్యమించినా ఒడంబడికలు తదితర విషయాలను పట్టుక వ్రేలాడక మానవత్వమును దృష్టిలో నుంచుకోవాలని శ్రీ నెహ్రూ కోరారు.

"పశ్చిమ జర్మనీ నుండి పశ్చిమ బెర్లిన్ సంబంధాలను కట్టుదిట్టంచేసిన తీవ్ర పరిణామాలకు దారితీయదని యెవరూ అనుకోలేరు. కనుక వాటి సంబంధాలను యథావిధి కొనసాగించాల్సిన అవసరముంది. ఈ విషయమై యెన్నో పర్యాయాలు వేను నొక్కి చెప్పటకూడ జరిగింది. క్రుశ్చేవ్ కూడ అందుకు తలూపారు. కనుక చర్చలు జరుపుటకు గొప్ప అవకాశ ముంది." అన్నారు శ్రీ నెహ్రూ.

తూర్పు, పశ్చిమ బెర్లిన్ సంబంధాలను ప్రస్తావించి రెంటి మధ్య ప్రస్తుతం గొప్ప అవరోధం కలిగించ బడిందని ప్రధాని అన్నారు. ఈ శాఖాలిక అవరోధం బెర్లిన్ మహానగరంలో చైనా గోడవలెయుండరాదని ఆయన ఆశించారు. న్యాయరీత్యా యీ అవరోధం సమంజసమే కావచ్చు. కాని మరేవిధంగానూ అది నగరాభివృద్ధికి దోహదం చేయజాలదని, మానవత్వ రీత్యా దానివల్ల మిక్కిలి యిబ్బందులు కల్గుతాయని తెలిపారు.

సమస్యా పరిష్కారానికి అగ్రనాయకులు సంప్రదింపులకు యెంత త్వరలో దిగుతే అంత మంచిదని. ఆలస్యముచేసినకొద్దీ యిబ్బందు లధికమౌతాయని, ప్రపంచ నాయకులు ప్రస్తుత ప్రవర్తన ప్రచ్ఛన్నయుద్ధాన్ని నానాటికి అధికతరం చేస్తున్నదని, అందువల్ల దుష్పరిణామాలకు దారితీసే ప్రమాదముందని యే దేశమూ యుద్ధమును తలపెట్టుటలేదనే నమ్మకం తనకుందని అయితే జాతీయ గౌరవము వాటినలా ప్రవర్తింప జేయుచున్నదని శ్రీ నెహ్రూ చెప్పారు.

మహబూబ్‌నగర్ కాంగ్రెస్ పరిశీలకులుగా శ్రీ సిద్దారెడ్డి

శ్రీ హనుమంతరెడ్డి స్థానే నియామకం

హైదరాబాదు, ఆగస్టు 28

కాంగ్రెస్ అభ్యర్థుల నిర్ణయానికై మహబూబ్‌నగర్ జిల్లా పరిశీలకులుగా నిర్ణయింపబడిన శ్రీ దేవులపల్లి రామానుజారావు, శ్రీ చౌటుపల్లి హనుమంతరెడ్డి యీమాసం 25 న ఉదయం కారులో బయలుదేరి షాద్‌నగర్ చేరుకొని యుండిరి. కాని హనుమంతరెడ్డిగారు అస్వస్థతవల్ల నాడే సాయంత్రంలోగా నగరానికి తిరిగి వచ్చారు. శ్రీ హన్మంతరెడ్డి స్థానే శ్రీ శీలం సిద్దారెడ్డిని ఎ.పి.సి.సి. పరిశీలకులుగా నిర్ణయించినందున ఆయన నేడు మహబూబ్‌నగర్ బయలుదేరి వెళ్ళారు. రేపు వనపర్తి వెళ్ళనున్న శ్రీ రామానుజరావుతో పాటు వీరుకూడా అచటికి వెళ్తారు. ఆ తర్వాతి కార్యక్రమములోకూడ శ్రీ సిద్దారెడ్డి రామానుజరావుగారితోపాటు పర్యటిస్తారు.

ఇరువైమందికిగాయాలు

హైదరాబాద్, ఆగస్టు 28

చార్‌కమాన్ ప్రాంతంలో వెండి బంగారు నగల వ్యాపారస్తులు అక్రమంగా నిర్మించిన కట్టడాల మున్సిపల్ స్టాఫ్ కూలకొట్టగా కొందరు తిరుగబడి రాళ్ళు రువ్వడంవల్ల దాదాపు 20 మంది గాయపడినారు.

అన్ని రాష్ట్రాలలో విజయంతధ్యమని కాంగ్రెసు అధ్యక్షుని ప్రకటన

లఘుపరిశ్రమల మంత్రిపై ఆరోపణలు, కార్పొరేషన్ స్థాయి సంఘ సభ్యుల ఎన్నిక వ్యవహారంపై శ్రీ సంజీవరెడ్డి అభిప్రాయాలు

హైద్రాబాద్, ఆగస్టు 28

వచ్చే జనరల్ ఎన్నికలలో కాంగ్రెస్ అన్ని రాష్ట్రాలలో అత్యధిక మెజారిటీతో గెలువగలదని కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఎన్. సంజీవరెడ్డి ఇక్కడ ప్రకటించారు.

కేరళ శాసనసభకు సీతి సాహెబ్ (ముస్లింలీగ్) మృతి వల్ల ఏర్పడిన ఖాళీకి జరిగే ఉప ఎన్నికలో కాంగ్రెస్ తన అభ్యర్థిని నిలుపగలదా? అని ప్రశ్నించగా శ్రీ సంజీవరెడ్డి తమకు ఆ విషయం తెలువదన్నారు. కాంగ్రెస్ తనకు గెలుపు అవకాశాలు లేనిచోట, అభ్యర్థుల నిలువదని అనవసరంగా తన శక్తియుక్తుల వ్యర్థం చేసుకోలేదని మాత్రం చెప్పారు.

వచ్చే ఎన్నికలలో మరే పార్టీతోను కాంగ్రెసు పొత్తు కలువదని కేరళలో పూర్వం ప్రత్యేక పరిస్థితి ఉండబట్టి ఒప్పందం చేసుకోవలసి వచ్చిందని ఆ రాష్ట్రంలో చాలా ఎన్నికలు జరిగాయని ప్రజలు విసిగిపోయారని ప్రజాస్వామ్యంలో వారు విశ్వాసాన్ని కోల్పోయే అవకాశాలు ఉండెననివివరించారు.

హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ప్లానింగ్ కమిటికి ఈమధ్యజరిగిన ఎన్నికలలో కాంగ్రెసు పార్టీ ప్రతిపాదించిన లిస్టులో ఇత్తెహాదుల్ ముసల్మీన్ అభ్యర్థిని చేర్చడంపై ప్రశ్నించగా కాంగ్రెస్ అధ్యక్షులు అదినరియయిన చర్య కాదన్నారు. తాము అవిషయం విచారించగలమని అది తప్పుడు చర్యకావున ఇక ఆవిధంగా జరుగగూడదని తాము అనగలమన్నారు.

బెంగాల్‌కు సంబంధించినంత వరకు ఆరాష్ట్రంలో కాంగ్రెస్ ప్రతిపక్షాలకు కోల్పోయిన స్థానాలకు లిలిపే కాంగ్రెస్ అభ్యర్థుల పట్టిక నికరపరచబడినదని మిగతారాష్ట్రాల కాంగ్రెస్ అభ్యర్థులపట్టికలు శ్రీ నెహ్రూ విదేశ పర్యటననుండి వచ్చిన తర్వాత స్థిరీకరించబడడమౌతుందన్నారు. నవంబర్ వరకు కాంగ్రెస్ అభ్యర్థుల లిస్టులు సిద్ధంకాగలవు. ఆంధ్రనుండి 254స్థానాలకు వెయ్యికి పైగా కాంగ్రెస్ టికెటుపై దరఖాస్తులు వచ్చాయన్నారు. రాష్ట్ర స్థాయిలో కాంగ్రెసు అభ్యర్థులు ఏకగ్రీవంగా సిఫారసు చేసిన ఎ. ఐ, సి సి. వానిని యథాతథంగా ఆమోదిస్తుందని భావించరాదని పరిశీలకుల నివేదికల దృష్ట్యా ప్రతి దరఖాస్తు పరిశీలింపబడగలదని తెలిపారు శ్రీ సంజీవరెడ్డి.

లఘుపరిశ్రమల మంత్రిపై ఆరోపణలు

ఆంధ్రప్రదేశ్ లఘుపరిశ్రమల మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్‌పై రాష్ట్ర శాసనసభా వేదిక నుండి ఒక కాంగ్రెసు సభ్యుడు చేసిన ఆరోపణలను ఎ. ఐ. సి. సి. పరిశీలిస్తున్నదని కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ఎన్. సంజీవరెడ్డి తెలిపారు.

ఈ విషయమయి ఏమి చేయాలో మేము ఆలోచిస్తున్నాము అని అన్నారు వీరు పత్రికా ప్రతినిధులతో. శాసనసభలో ఒక కాంగ్రెసు సభ్యుడు కాంగ్రెసు మంత్రిపై ఇట్టి ఆరోపణల చేయడం తీవ్రమయిన క్రమ శిక్షణ వ్యతిరేకచర్య అని ఇట్టి వ్యవహారాల పార్టీస్థాయిలో చర్చించడం అర్హమైనదని కాంగ్రెసు అధ్యక్షులు అభిప్రాయపడినారు. కాంగ్రెసు పార్టీ సమావేశాలు ఇప్పటికన్నా తరచుగా జరుగుతూఉండాలని కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ వారాని కొకమారు సమావేశమవుతుంటుందని అట్టి సమావేశాలలో అన్ని వ్యవహారాల చర్చకు అవకాశం ఉంటుందని అన్నారు.

కాంగ్రెస్ శాసన సభ్యుడు ప్రగడ కోటయ్య రాష్ట్ర శాసన సభ వర్షాకాల సమావేశంలో గవర్నర్ ప్రసంగంపై చర్చ జరిగినప్పుడు లఘుపరిశ్రమల మంత్రిపై తీవ్ర ఆరోపణల చేయడం పత్రికా పాఠకుల దృష్టికి తేబడుతున్నది. పత్రికల ద్వారానే తమకు ఈసమాచారం తెలిసిందని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈ విషయాన్ని తమకు తెలువవలసి ఉండెనని అన్నారు. ఈ విషయమై రాష్ట్ర పార్టీ నాయకుడు ఏమైనా చర్యతీసుకునేదీ లేనిదీ తీసుకొనేపక్షంలో అది ఎంతవరకు సరిపోయిందీ లేనిదీ ఎ.ఐ.సి.సి. పరిశీలించగలదన్నారు వీరు.

భూటాన్ అభివృద్ధికి రు. 17.5 కోట్లు

న్యూఢిల్లీ, ఆగస్టు 28

భూటాన్ అభివృద్ధి సమస్యల పరిశీలనకు నియమించబడిన సాంకేతిక బృందం రు. 17.5 కోట్ల పథకాన్ని సూచించినదని విదేశాంగవ్యవహారాల పార్లమెంటరీ కార్యదర్శి సాదత్ అలీఖాన్ నేడు లోకసభలో తెలిపారు. ఈ స్కీము అమలుకు భారత ప్రభుత్వం ద్రవ్య సదుపాయాన్ని కల్గించగలదు.

తారాసింగ్ స్థితి ఆందోళనకరం

అమృతసర్, ఆగస్టు 28

పద్నాలుగుదినాలనుండి నిరశనదీక్షలో ఉన్న మాస్టర్ తారాసింగ్ పరిస్థితి "తీవ్ర ఆందోళనకర స్థితి"లోకి మారిందని నేటి సాయంత్రము ఆతని వైద్యులు విడుదల చేసిన బులిటిన్‌లో పేర్కొనబడింది. ఈతను మొత్తము 20 పౌండ్లు బరువు తగ్గాడు.

సహకార ప్రొసెసింగ్ సౌకర్యాల అభివృద్ధి

జాతీయ సహకారోద్యమాభివృద్ధి మండలి చర్చ

న్యూఢిల్లీ, ఆగస్టు 28

జాతీయ సహకారోద్యమాభివృద్ధి, గిడ్డంగి మండలి ఇక్కడ సమావేశమై శ్రీ ఆర్.జె. సరయా అధ్యక్షత క్రింద ఏర్పడిన సహకార ప్రొసెసింగ్ వ్యవహార సంఘము నివేదికనూ, డాక్టరు పి. నటేశన్ అధ్యక్షత క్రింద యేర్పడిన సహకార వాడకందార్ల సొసైటీల వ్యవహార సంఘము నివేదికనూ చర్చించింది. ఇది ఈమండలి 12వ సమావేశం. కేంద్ర సమాజాభివృద్ధి సహకార శాఖామంత్రి శ్రీ ఎస్. కె. డే ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

సహకార ప్రొసెసింగు వ్యవహార సంఘము చేసిన సిఫార్సులను ఈ మండలిస్థూలముగాఅంగీకరించింది. ప్రొసెసింగ్ సంఘాల అభివృద్ధికి సొమ్ము అందచేసే పద్ధతిలో కొన్ని మార్పులు చేయవలసిందని అభిప్రాయపడింది.

కొత్తగా నెలకొల్పబడే ప్రొసెసింగ్ సంఘాలకు తోడ్పడేందుకు గాను ఒక ప్రవీణుల బృందాన్ని కేంద్ర సమాజాభివృద్ధి, సహకార మంత్రిత్వశాఖ నియమించాలని యీ మండలి అభిప్రాయము.

సహకారోద్యమములో అన్ని రంగాలలోనూ ప్రగతి సమంగా ఉండేటట్లు చూడాలని యీ సమావేశానికి అధ్యక్షత వహించిన కేంద్ర సమాజాభివృద్ధి, సహకార శాఖా మంత్రి శ్రీ ఎస్. కె. డే ఉద్బోధించారు. ఏదో ఒక రంగములో తీవ్రమైన అభివృద్ధిని సాధించడమేగాక, అన్ని రంగాలలోనూ, ముఖ్యముగా సహకార ప్రొసెసింగ్ రంగములో ప్రత్యేక కృషి జరగాలని ఆయన అన్నారు.

గ్రామ ప్రాంతాలలో సేవాసహకార సంఘాలు కృషిచేస్తున్నాయనీ, నగర ప్రాంతాలలో సహకారోద్యమం బలహీనముగా ఉందనీ, అందువల్ల అక్కడ వాడకందార్ల సహకార సంఘాలను ఆర్థికాది సహాయము చేయడముద్వారా ప్రోత్సహించాలనీ యీ మండలి అభిప్రాయపడింది.

మోతుపురం మహిళా మండలి వార్షికోత్సవం

ఖమ్మం, ఆగస్టు 28

మోతుపురం మహిళామండలివార్షికోత్సవం గత శనివారంనాడు సమితి అధ్యక్షులు శ్రీ ఆర్. సత్యనారాయణరావు అధ్యక్షతన జరుపబడింది.

మండలి తయారుచేసిన చేతివస్తువుల ప్రదర్శనకుఅంతకుముందు. అసిస్టెంటు మహిళా సంక్షేమాధికారిణి శ్రీమతి లలితాబాయి ప్రారంభోత్సవంజరిపింది. మండలి అధ్యక్షురాలు శ్రీమతి సరస్వతి సభికులకు స్వాగతం చెప్పింది. శ్రీమతి విలాసనివేదికను చదివింది. బి. డి. ఓ; తదితరులు యీ సందర్భమున ప్రసంగించారు.

రూపాయి పొదుపు ఉద్యమానికి బి. డి. ఓ. యీ గ్రామంలో ప్రారంభోత్సవం జరిపారు. ఖమ్మం జిల్లా గ్రంథాలయంలో రు. 1200 విలువగల పుస్తకాలతో ఒక పిల్లల విభాగం ప్రారంభింపబడింది.

గోదావరి వరదనీరు తగ్గుదల

రాజమండ్రి, ఆగస్టు 28

గోదావరి వరదనీటి ఉధృతం తగ్గినందున తిరిగి లాంచీలనడుపడం ప్రారంభించబడింది. ధవళేశ్వరం ఆనకట్టవద్ద నీటి మట్టం 12.4 అడుగులు ఉన్నది. గోదావరి రైల్వేబ్రిడ్జివద్ద 55.1 అడుగు ఉన్నది.

ఖాదీ భండార్‌లో దొంగతనం

హైద్రాబాదు, ఆగస్టు 28

ప్రకాశగిర్జి కోఠివద్దగల ఖాదీ భండార్‌లో నిన్న దొంగతనం జరిగి చాలా విలువయిన చీరెలు దొంగిలింపబడినవి.

అఖిల భారత బ్యాంకు ఉద్యోగుల సంఘం

న్యూఢిల్లీ, ఆగస్టు 28

నేషనల్ ఇండస్ట్రియల్ ట్రిబ్యూన్ బొంబాయి యిచ్చిన ఉత్తర్వు పై అఖిల భారత బ్యాంకు ఉద్యోగుల సంఘం చేసుకున్న అపీల్‌ను సుప్రీం కోర్టు నేడు త్రోసివేసింది.

కటాంగా నిరాయుధీకరణపై ఇండియా ఏకీభావం

లోకసభలో ప్రధాని వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 28

కాంగో కేంద్ర ప్రభుత్వాన్ని బలపరచి కటాంగాలోని కొన్ని తిరుగుబాటు శక్తుల్ని నిరాయుధం చేయడానికి కాంగోలోని ఐక్యరాజ్యసమితిఅధికారులు పూనుకున్నారని సమితిలక్ష్యముతో భారతదేశం పూర్తిగా ఏకీభవిస్తున్నదని ప్రధానినెహ్రూ నేడు లోకసభలో శ్రీ హేంబారువా ప్రశ్నకు జవాబిస్తూ వెల్లడించారు.

సమితిఅధీనంలోఉన్న భారతసేనలు 16 విమానాలనిండా కటాంగాకు పంపబడ్డాయట కదా భారత ప్రభుత్వము ఏమనుకుంటున్నదని శ్రీ బారువా ప్రశ్నించగా సమితి చర్యను గూర్చి వేరే అనుకొనే ప్రశ్నేలేదని నెహ్రూ జవాబిచ్చారు.

కాంగోకు అదనముగా దళాలు పంపాల్సిందిగా సమితి ఇండియాను కోరిందా, అయితే ఏమి చర్య గయికొన్నారనిఆరుగురుకలిసి వేసినప్రశ్నకు జవాబిస్తూ విదేశాంగశాఖఉపమంత్రిణి అదనపు దళాలకై సమితికోరిందనీ ఆ విషయం ఇంకా ఆలోచనలో ఉందనీ అన్నారు.

అనుబంధ ప్రశ్నలకు జవాబిస్తూ ప్రధానినెహ్రూ ప్రస్తుతం కాంగోలో 5 వేల మంది భారత సైనికులున్నారనీ వీరంతా ఒక్కచోటనే వారి అధికారుల అధీనంలోనే ఉన్నారనీ ఆ దళాలు ఇండియాకు తిరిగి ఎప్పుడు వచ్చేది తెలియదని తెలిపారు.

బెయిలుపై శ్రీ పద్మనాభన్ విడుదల

హైద్రాబాద్, ఆగస్టు 28

సెంట్రల్ క్రైమ్ స్టేషన్ ఇనస్పెక్టరు ఒకరు నేడు ఫ్లాష్ పబ్లికేషన్స్ ఎడిటర్ ఇ. వి. పద్మనాభన్‌ను నాన్ బెయిలెబుల్ వారంటుపై అరెస్టుచేసి రేవ నగర మెజిస్ట్రేటు కోర్టులో హాజరు పరచాడు.

శ్రీ పద్మనాభన్ మెజిస్ట్రేటు ఉత్తర్వు ననుసరించి బెయిలుపై విడుదల చేయబడినాడు. ఈతని ఇంటనాటుబాంబు ప్రేలుడు సందర్భంగా పోలీసులు ప్రేలుడు పదార్థాల చట్టాన్ని అనుసరించి కేసు పెట్టారు.

దివిసీమకు శాశ్వత వరదనిరోధక పథకాలు

ముఖ్యమంత్రి, ప్రణాళికా మంత్రులకు మెమోరాండం

హైద్రాబాద్, ఆగస్టు 28

దివిసీమలో వరదనిరోధానికి ఐదు శాశ్వతపథకాలను ఒక మెమోరాండం ద్వారా ప్రభుత్వానికి అందజేయడం జరిగింది. దివిసీమ వరదబాధితసహాయతా సంఘాధ్యక్షుడు శ్రీ ఎం. వి. కృష్ణారావు (ఎం.పి.) నిన్న ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్యను, ప్రణాళికా మంత్రి శ్రీ పి. రంగారెడ్డిని కలిసి మెమోరాండం అందజేశారు.

దివిసీమ వరదప్రమాద నిరోధానికి సూచించబడిన ఐదు పథకాలకుగాను 67 లక్షలుఖర్చుఅయింది. దాదాపు 30 వేలఎకరాలకు అదనముగా సేద్యపు నీటిసౌకర్యం ఏర్పడి 50 వేల మందికి లాభం కలుగుతుంది.

మెమోరాండంలో సూచించబడిన ఐదుపథకాలు ఇవి: ఎదురుమొండి పంపింగ్ ప్రాజెక్టు, అయోధ్యవరదకట్ట నిమిత్తం మోపిదేవివార్ఫ్, పెరకశెట్టిపల్లి డ్రైనేజీస్కీం, వాడపాలెంనుండి పాలేరువరకు కరకట్ట, దివిసాలూకాలో గుండెం స్కీం.

వరదబాధిత ప్రాంతాలను ప్రణాళికా మంత్రి శ్రీ రంగారెడ్డి ఆగస్టు 31 న వెళ్ళి చూడనున్నారు. ఆ సందర్భంగా ఆయన పునిగడ్డలో వివిధపథకాల్ని గురించి అధికార అనధికారులతో చర్చిస్తారు.

బ్రిటిష్ గయానాకు స్వాతంత్ర్యం

వెంటనే లభింపజేయబడాలని చెడ్డీజగన్

జార్జిటౌన్, ఆగస్టు 28

బ్రిటిష్ గయానాకు వాగ్దానం చేయబడిన స్వాతంత్ర్య ప్రదానం ఒరటి రెండేళ్ళదాకా వాయిదాపడకుండా ఇప్పుడే అమలుకావాలని పీపుల్స్ ప్రోగ్రెసివ్ పార్టీ నాయకుడు బ్రిటిష్ గయానా ప్రతిపాదిత ప్రధాని డా॥ చెడ్డీజగన్ నిన్న దేశవ్యాప్తంగా ఒక రేడియో బ్రాడ్‌కాస్టులో అన్నాడు.

.....

మూడవకూటమి నిర్మాణం

బర్మా అంగీకరించబోదని యును ప్రకటన

కలకత్తా, ఆగస్టు 28

ప్రపంచ రాజ్యాలలో మూడవ కూటమి నిర్మాణాన్ని భారతదేశం వలె బర్మాకోరబోదని బర్మాప్రధాని యూను నేడు ఇక్కడ తెలిపారు. తటస్థరాజ్యాల సమావేశంలోపాల్గొనడానికై బెర్లిన్ వెళ్ళుతూ రంగూన్ మండి యును ఇక్కడికి వచ్చాడు. డండం విమానాశ్రయంలో కొద్దిసేపు ఆగిన తర్వాత గయకు వెళ్ళారు. బుద్ధగయనుండి ఢిల్లీకి వెళ్ళి రేపు రాత్రి ప్రధాని నెహ్రూను కలువగలరు.

ప్రపంచ ప్రభుత్వ స్థాపనకు సహాయ నిరాకరణోద్యమం

భారత సోషలిస్టు పార్టీ మానిఫెస్టోలో విజ్ఞప్తి

లఖ్నో, ఆగస్టు 18

ప్రపంచ పార్లమెంటును, ప్రపంచ ప్రభుత్వాన్ని స్థాపించుట యేవిధంగానూ సాధ్యంకాదేన్నచో ప్రపంచ మంతటా సహకారనిరాకరణోద్యమం ఆరంభించాలని భారత సోషలిస్టుపార్టీ మానిఫెస్టో విదేశీవిధానంలో ప్రజలకు విజ్ఞప్తి చేయబడింది. ఈ మానిఫెస్టో నిన్న పత్రికలకు అందజేయబడింది. భారతదేశంలోను, ప్రపంచంలోను దారిద్ర్యాన్ని నిర్మూలించుటకు భారత విదేశీ విధానం ప్రధానలక్ష్యంగా పెట్టుకోవాలని అందులోరబడింది.

అల్జీరియా నూతన మంత్రివర్గం

ట్యూనిస్, ఆగస్టు 27

అల్జీరియా తాత్కాలిక ప్రభుత్వం నేడుప్రకటించిననూతనమంత్రివర్గంలో ఫర్హాత్ అబ్బాస్ స్థానే బెన్‌యూసుఫ్ బెన్‌ఖెడా ప్రధానిగా నియమించబడినాడు. ఈ నూతన మంత్రివర్గంలో ఫర్హాత్ అబ్బాస్ పేరులేదు.

టిబెట్‌లో ఆహారక్లిష్టత

న్యూఢిల్లీ, ఆగస్టు 28

టిబెట్ చరిత్రలో నేనెన్నడూకనివిని ఎరుగనంతగా ఆహారక్లిష్టతను ఎదుర్కొంటున్నదని టిబెట్ నాయకుడు దలైలామా తెలిపాడు.

రెండవ జాతీయ వ్యవసాయ ప్రదర్శనం

మద్రాసు, ఆగస్టు 28

1962 జనవరి 14 నుండి ఫిబ్రవరి 20 వరకు రెండవ జాతీయవ్యవసాయ ప్రదర్శనం ఇక్కడ జరుగుతుంది.

స్థిర సం. శ్రావణ బ॥ చవితి
రా. 7-54 రేవతి రా. 6-46
ఉ. వ 7-41 మొ: 9-10 వరకు
(శాలివాహన శకము: 7-6-1883))
29-8-1961 మంగళవారము

"వికృతులు మహాదాదిక సప్తక ముభయ విధేంద్రియములు పదియు విషయ పంచకమును మనసును గూడఁగ వికారబోడశక మిది వివేకాభ్యర్థి."

— భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 35280

29 ఆగస్టు 1961
మంగళ వారము

పౌరశిక్షణ-ఎన్.సి.సి.

-చిత్రి ఉం-

ఈ నాడు దేశ పరిస్థితుల్ని అవగతం చేసుకుంటున్న ప్రతి వారూ జాతీయ సమైక్యత, సమగ్రతల ఆవశ్యకతను నొక్కి వక్కాణిస్తున్నారు. మన ఉజ్వల ప్రగతికి, మనస్వాతంత్ర్య రక్షణకు జాతీయ సమైక్యత, సమగ్రతలు ముఖ్యాంశాలేకాదు, ప్రాణపదాలని వేరే చెప్పనక్కరలేదు. 'ఇది నాజాతి, నాదేశం, దీని అభ్యున్నతి నా అభ్యున్నతి' అనే అహమిక దేశస్థాయిలో ప్రతివారూ కలిగి ఉన్ననాడే జాతీయ శీలం ఏర్పడుతుంది. ఈ జాతీయ శీల నిర్మాణానికి ముఖ్యమైనది క్రమశిక్షణ.

క్రమశిక్షణ అనగానే మనకు సాధారణంగా రాజకీయపక్షాలు, విద్యార్థి రంగాలు జ్ఞాపకం వస్తాయి. రాజకీయ పక్షాల్లో జాతీయశీలం లోపించినప్పుడే క్రమశిక్షణకు సంబంధించిన సమస్యలుఎదురవుతున్నాయి. అలాగే-విద్యార్థుల్లోకూడ జాతీయశీలం పరిపోషింపబడినప్పుడు విద్యమినహా ఇతరాంశాలకు, ఉద్యమాలకు, ఆందోళనలకు వారి మనస్సులు ఆకర్షితం కావడం ఉండదు. అసలు దేశంలో ఇంకా విద్యావిధానం జాతీయావసరానుగుణంగా మారలేదనీ అందువల్లనే విద్యార్థుల్లో యీ ఆందోళనలు - క్రమశిక్షణలేమి రూపాల్లో బహిర్గత మౌతున్నదనీ ఒక విమర్శకూడా కద్దు.

ఏమయినప్పటికీ సహకార దృక్పథంతో దేశావసర పరిజ్ఞానంతో జీవితంలో ఒక క్రమశిక్షణను అలవరచుకోడం జరిగితే ఆందోళనాత్మక దృక్పథం కొంత నశించి సహనాత్మక దృక్పథం ఏర్పడుతుంది. సహన సహకారాలే క్రమశిక్షణలోని మూల సూత్రాలు. ఇందుకు ఎన్. సి. సి. చేస్తున్న దోహదం ఎంతైనా శ్లాఘనీయం. పౌరశిక్షణలో ఎన్. సి. సి. ఒక భాగమనీ, అది కేవలం విద్యార్థి రంగానికి మాత్రమే పరిమితం కాలేదనీ భారత రక్షణ శాఖ మంత్రి శ్రీ వి. కె. కృష్ణ మీనన్ ఉద్ఘాటించారు. విద్యార్థి రంగంలో ఎన్. సి. సి. ద్వారా పడిన క్రమశిక్షణ పునాదులు తప్పక భావి జీవితాన్ని క్రమబద్ధం చేయగలవు. ఆవిధంగా పౌర జీవిత పరిణామంలో క్రమశిక్షణకు అనువైన ప్రాముఖ్యం లభిస్తుంది. క్రమశిక్షణ సమకూరిననాడు జాతీయ శీలమునకు దేశంలో కొరత ఉండదు. దేశ ప్రగతికి ఇక నిరాటంక స్థితి ఏర్పడినట్లే అవుతుంది.

క్రమశిక్షణ కల్పనకు ఎన్. సి. సి. ని ప్రాతిపదికగా గ్రహించినట్లయితే దాని విస్తృతీకరణ పథకం పూర్తికావించబడి దేశానికి ఎన్. సి. సి. ఒక పెట్టని కోటగా ఏర్పడుతుంది. సుశిక్షితులైన యువకులు, విద్యార్థులు దేశానికి ఒక శాంతి సేనగా రూపొంద గలుగుతారు. సైనిక వ్యవస్థలోని క్రమశిక్షణ, నిత్య జీవితంలోని విలువల వైషమ్యాలూ రెండూ కలయగలిపిన మేధస్సుతో నేషనల్ కేడెట్ కోర్‌కు ఒక జాతీయతాభావం, సచ్ఛీలం, సహకారదృష్టి ఏర్పడుతాయి. మనం కట్టే ప్రాజెక్టులు, నిర్మించే ఫ్యాక్టరీలకన్న ముందీ జాతీయశీల నిర్మాణం అత్యావశ్యకం. దేశంలో పెట్టుబడి వృథా అవుతున్న దన్నప్పటికీ, అవినీతి పెచ్చుమీరిపోతున్న దన్నప్పటికీ, స్వార్థపరత్వం విషజ్వాలలు క్రక్కుతున్న దన్నప్పటికీ జాతీయ శీలలోపమే ముఖ్య హేతువు. జాతీయ ప్రగతికి ఆటంకాలుగానిలిచే యీఅవగుణాల్ని తొలగించగల ఎన్. సి. సి. ని శాంతిసేనగా మనం స్వీకరించడం అవసరం.

దేశంలో అనేక బీభత్సాలు సంభవిస్తున్నాయి. వరదలు, అగ్నిప్రమాదాలు, ఇతరతాత్కాలికోద్రేక సంఘటనలు నగర జీవితాల్ని పల్లెల్లో ప్రజల్ని కలవరపెడుతుండడం సహజం. అటువంటి వాతావరణాల్ని ఎదుర్కొని ప్రజాసంక్షేమానికి శాంతిభద్రతలకు అత్యవసర కృషి జరుపగల ఎన్. సి. సి. ని ప్రతిరాష్ట్రమూ పటిష్ఠపరచు కోడం ముఖ్యం. దేశంలో రెండవశ్రేణి రక్షణ దళంగా ఎన్. సి. సి. పౌరులకు ఉపయుక్తమౌతుంది. ఎన్. సి. సి. శిక్షణ పొందినవారంతా యుద్ధరంగంలోకి వెళ్ళవలసి వస్తుందనే భయం చాలమంది తలిదండ్రుల్లో ఉన్నట్లు అవగతమౌతున్నది. ఎన్. సి. సి. అత్యవసర పరిస్థితుల్లోగాని యుద్ధరంగం ప్రవేశించవలసిన అవసరం ఉండదు. అటువంటి అవాంతర వేళల్లో దేశరక్షణకు పూనుకునే యువకుల్ని తయారు చేయడంకన్న తలిదండ్రులకు దేశానికీ మరోఘనతకూడా ఉండబోదు. ఎన్. సి. సి. శిక్షణపొందిన ప్రతివిద్యార్థి దేశంపట్ల, జీవితంపట్ల తన బాధ్యతల్ని గుర్తెరిగిన శిక్షిత పౌరుడుగా రూపొంది భావిభారత ప్రగతికి కీలక శక్తి అవుతాడు. తాత్కాలికాందోళనల నుండి భయాలనుండి గ్రామస్తుల్ని నగరవాసుల్ని కాపాడ గలిగిన శాంతి వీరుడుగా నిలువగలుగుతాడు. జాతి సంక్షేమ కార్యక్రమాల్ని నిజాయితీతో నిర్వహించడానికి అనువైన కార్యకర్తగా తయారవుతాడు.

జాతీయ పౌర సేనగా శాంతి సేనగా అశేష ప్రాధాన్యం గలిగిన క్రమశిక్షణకు ప్రాతిపదికగా నేషనల్ కేడెట్ కోర్ ఆంధ్రప్రదేశ్‌లోలక్ష్యాలను అధిగమిస్తున్నందుకు సంతోషం. క్రమశిక్షణతో శాంతి సైనికుడుగా తయారైన ప్రతివిద్యార్థీ, ప్రతి పౌరుడూ దేశానికి గర్వకారణమే. జాతి రక్షణ దీక్ష, అపాయాల్లో ఆదుకొనే సేవాభావం, సహనాన్నీ సహకారాన్నీ మేళవించ గలిగిన క్రమశిక్షణ యీమూడూఉన్నవారెంత మంది దేశానికి లభిస్తే అంత త్వరగా మన ఆర్థిక దాస్యం తీరుతుంది, మన గడ్డమీదికి ఎదుటివారి విషదృక్పసారమూ అడ్డగింప బడుతుంది.

—...

న్యూఢిల్లీ, ఆగస్టు 28

1959లో పేటంట్ల రిజిస్ట్రేషన్ కై 3965 దరఖాస్తులురాగా 1960లో 4508 దరఖాస్తులు వచ్చాయి.

విద్యార్థులు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలి

నిజాంకళాశాలసభలో రక్షణమంత్రి హితవు

హైద్రాబాదు, ఆగస్టు 28

నేడుప్రపంచంలో ప్రజానీకం మహత్తరమైన శక్తిగా రూపొందుతున్నదని వీరిలోఒక వర్గము మరొకవర్గం క్రింద ఆర్థిక దాస్యము చేయడానికి వదిలివేయటం జరిగిందని భారత రక్షణ శాఖమంత్రి శ్రీ వి.కె. కృష్ణమీనన్ నిన్న ఉద్ఘాటించారు.

ఈ దృక్పథం నాధారం చేసుకొనే భారతదేశపు విద్యావిధానాన్ని పరిశీలించాలని నిన్న మధ్యాహ్నం నిజాం కళాశాల ఆవరణలో జరిగిన విద్యార్థులసభలో ఆయన పేర్కొన్నారు.

వర్తమాన శతాబ్దంలో యేర్పడ్డ చెప్పుకోతగ్గ మార్పులలో వాస్తవాన్ని వెంటనే విశ్వసించలేని పరిస్థితి ఒకటి నిజాన్ని అనేక విధాలుగా పరిశీలించటం జరుగుచున్నది. పూర్వులుగతంలో సాధించిన అమూల్యఅనుభవంపై నేటి నవప్రపంచ మాధారపడివున్నది. ఈ భావాన్ని విద్యార్థుల మనస్సులలో యీ విద్య పెంపొందింపచేయని పక్షంలో యీ నాడు దేశంలో సాగుతున్న సంఘర్షణ సమసిపోయే అవకాశములేదు.

ఉన్నసంఘటనఅంతా జోతిశ్శాస్త్రవేత్త అణుశక్తి విజ్ఞానిమధ్య కొత్తపాతలమధ్య వున్నదని, మానవునితిరోగమనానికి, పురోగమనానికి అవరోధంగా దీనిని తొలగించుకోవలసిన అవసరమేర్పడిందని ఆయన స్పష్టం చేశారు. విద్యార్థులు కళాశాలలలో విద్యావ్యాసంగాలు పూర్తిచేసుకొన్న మీదట నిజజీవితంలో ప్రవేశించుటకు అనువైనమార్గం యిప్పుడుకనపడటం లేదని యిదిఒక సమస్యగా రూపొందిందనిదీనినిపరిష్కరించవలసి వున్నదని శ్రీ కృష్ణమీనన్ అన్నారు విద్యార్థులు తమ సంఘాలను ఆర్థిక నర్దుబాటుచేసుకొనుటకే అవియేర్పడ్డాయని తలచరాదని, విద్యార్థుల సమస్యలను పరిష్కరించుటకు వారిఉజ్వల భవిష్యత్తును చక్కదిద్దగలిగిన స్థాయిలో వాటినివుంచాలని ఆయన సూచించారు.

పరీక్షల ప్రశ్నాపత్రాలు కఠినంగా వున్నాయన్న కారణంగా విద్యార్థులు సమ్మెలు చేయటానికి తీసుకొనేనిర్ణయాలను హర్షించలేమని, విద్యార్థులు తమలో ఆత్మవిశ్వాసం పెంపొందించుకొనుటకు ప్రయత్నించాలని తాము కోరుతున్నామని తద్వారావారు వాస్తవజీవితంలో అర్హమైనపదవులను నిర్వహించకలిగే స్థాయినందుకోగలరని ఆశిస్తున్నామన్నారు.

ప్రస్తుత దేశపరిస్థితులలో విద్యకు ఉన్న అవకాశాలను ప్రస్తావించి వర్తమానకాలంలో అనేక విషయాలు పరిస్థితులు యేర్పడ్డాయని వీటిలోశ్రేష్ఠాన్ని దేశంలోని ప్రజలజీవితాన్ని విద్యార్థిలోకాన్ని పరిణామదశలో ముంచెత్తుతున్నాయని ఆయన అన్నారు. 20వ శతాబ్దం విజ్ఞాన పరిశోధనలు, యుద్ధాలతో కూడిన జాతీయతత్వ యుగంగా నేర్కొనబడుచున్నదని శ్రీ కృష్ణమీనన్ చెప్పారు. ప్రస్తుత ప్రపంచ పరిస్థితులు సంక్షిప్తంగా సమీక్షించి యిప్పుడు మంచిఆందోళ పరిస్థితులలో ఉన్నదంటూ యుద్ధభయం లేకపోయినప్పటికి ప్రపంచ దేశాలు సర్వదా కష్టములతో సతమతమవుతున్నాయని రక్షణమంత్రి తెలియజేశారు.

రాష్ట్ర విద్యాశాఖమంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు సభకు అధ్యక్షతవహించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు శ్రీ డి. ఎస్. రెడ్డి. వందనసమర్పణ చేశారు.

...—

భారత కర్షక సహకార బ్యాంకు

కేంద్ర వ్యవసాయమంత్రి వివరణ

మద్రాస్, ఆగస్టు 28

రెండున్నరకోట్ల వాటా మూలధనముతో గత నవంబరులో భారత కర్షక సహకార బ్యాంకు నమోదైనదని భారత కృషిక్ సమాజం ఆధ్వర్యాన యీ బ్యాంకు స్థాపించబడిందనీ కేంద్ర వ్యవసాయ మంత్రి డా॥ పంజాబ్‌రావు దేశ్‌ముఖ్ నిన్న ఇక్కడ అన్నారు.

విమానాశ్రయంలో డా॥ దేశ్‌ముఖ్ విలేఖరులతో మాట్లాడుతూ పాటియాలా మహారాజా అధ్యక్షుడుగా 1961 ఫిబ్రవరిలో డైరెక్టర్ల బోర్డు ఏర్పాటైందనీ శ్రీ సి. డి. దేశ్‌ముఖ్ డైరెక్టర్లలో ఒకరనీ చాలా మంది డైరెక్టర్లు ఎన్నుకోబడినవారైనప్పటికీ కొందరు భారత కృషికసమాజం నామినేట్ చేసిన వారున్నారనీ వివరించారు.

ఈ బ్యాంకు వాటా ధనం విలువ రు. 100. ఎవరూగాని వంద వాటాలకన్న ఎక్కువ పొందడానికి అనుమతింపబడరు. 75 శాతం వాటాదార్లు కర్షకులే అయిఉంటారు. ఐదు లక్షల పైబడి వాటా మూలధనం సేకరించబడిన జిల్లాలలో బ్యాంకు శాఖలు ఏర్పాటుఅవుతాయని కూడా కేంద్ర మంత్రి డా॥ దేశ్‌ముఖ్ తెలిపారు.

ఘానా హైకమీషనర్ మృతి

న్యూఢిల్లీ, ఆగస్టు 28

ఢిల్లీలోని ఘానా హైకమీషనర్ రెండవ నానా క్వబేనా కేనా యీ ఉదయం గుండెపోటుతో 3-30 లకు చనిపోయారు. ఆయన వయస్సు 45 సంవత్సరాలు. భార్యగర్భవతిగాఉంది ప్రత్యేక విమానంలో నానా క్వబేనా కేనా కళేబరం ఘానాకు పంపబడుతున్నది. ఢిల్లీలో విచార సూచకంగా పతాకాలు అవనతం చేయబడ్డాయి. భారత ప్రభుత్వ సంతాపాన్ని తెలియ జేయడానికి ఛీఫ్ ఆఫ్ ప్రొటోకోల్ శ్రీ ఎస్. కె. బెనర్జీ ఘానా హైకమీషనర్ అధికారులను కలిశారు.

—....

పంచాయత్‌రాజ్ పరిశీలనా బృందం

ఆగస్టు 24 న కరీంనగర్ సందర్శన

కరీంనగర్, ఆగస్టు 28

గ్రామీణాభివృద్ధి స్వచ్ఛంద సంస్థల సంఘాధ్వర్యమున 4 గురు సభ్యులతో గూడిన పరిశీలనా బృందము ఆంధ్రప్రదేశ్‌లో పరిపాలనా వికేంద్రీకరణను పరిశీలించేందుకయి 21 ఆగస్టున పర్యటన నారంభించి 24 న కరీంనగరును దర్శించింది.

బృంద సభ్యులు పంచాయత్ రాజ్‌కు సంబంధించిన వివిధాంశాలను గూర్చి తెలుసుకునేందుకు పిలుగా ఆరోజు జిల్లాపరిషత్తు హాలులో ఒక సమావేశము యేర్పాటు చేయబడింది. జిల్లా పరిషత్తు సభ్యులు, జిల్లా అధికారులు, పంచాయత్ సమితుల అధ్యక్షులు సమావేశంలో పాల్గొన్నారు.

పరిశీలనా బృందము యిచటికి సమీపములోని పర్లపల్లిని దర్శించింది. పరిషత్ అధ్యక్షులు యీ సందర్భమున బృందానన్నుసరించారు. అంతకు క్రితము మెట్‌పల్లిని కూడ దర్శించుట జరిగింది. ఈ రెండు గ్రామాల్లో పంచాయత్ సభ్యులతో యిష్టాగోష్ఠి చర్చలు జరిపి విషయాలమ గ్రహించుట జరిగింది.

జాతీయ సెలవులలో పనిచేసే రైల్వేవారు

అదనపు వేతనాలివ్వడానికి రైల్వేబోర్డు నిర్ణయం

కోయంబత్తూరు, ఆగస్టు 28

రిపబ్లిక్ డే, స్వాతంత్ర్యదినోత్సవం, గాంధీజయంతి— ఈమూడు జాతీయ సెలవు దినాలలోను పనిచేసిన రైల్వే ఉద్యోగులకు అదనపు వేతనం యివ్వబడుతుందని రైల్వేబోర్డు ఒక సర్క్యులర్‌ను రైల్వే యూనియన్‌లకు పంపినది.

ఏ పండుగలూ పబ్బాల సెలవులు లేని రైల్వే కార్మికులకు రిపబ్లిక్ డే, ఆగస్టు 15, గాంధీజయంతి సెలవులు అయినా యివ్వాలనీ, ఆరోజులలో కూడా పని చేయవలసి వచ్చిన వారికి అదనపు వేతనం ఇవ్వాలనీ జగన్నాథదాస్ పే కమిషన్ సిఫార్సును రైల్వే బోర్డు ఆమోదించింది.

పై మూడు దినాలలోనూ పనిచేసిన వాళ్ళకు 81 రూపాయల వరకు వేతనం గలవారయితే అదనముగా రు. 3.75 లు, రు. 81 నుండి రు. 500 వరకు వేతనంగలవారయితే రు. 3.75 నుండి 22.55 వరకూ అదనపువేతనం లభించగలదు.

.....

ఎక్స్‌రే టెక్నీషియన్ల నూతన కార్యవర్గం

హైదరాబాదు, ఆగస్టు 28

ఎక్స్‌రే టెక్నీషియన్లకు తగు న్యాయము కల్పించాలని సుల్తాన్ బజారు ఐ. ఎం. ఏ హాల్లో జరిగిన రాష్ట్ర ఎక్స్‌రే టెక్నీషియన్ల వార్షిక సమావేశములో వైద్యమంత్రి శ్రీ పి. వి. జి. రాజుకు విజ్ఞప్తి కావించబడింది. సమావేశానికి శ్రీ బి. వి. లాలా అధ్యక్షత వహించారు.

నూతన సంవత్సరానికి యీదిగువ కార్యకర్తలు ఎన్నికయ్యారు:

వి. కె. మానిచంద్ (అధ్యక్షుడు), హమీదలీఖాన్ బి. వాసుదేవలాల (ఉపాధ్యక్షులు), సయ్యద్ హబీబుర్ రహమాన్ (ప్రధాన కార్యదర్శి), ఎ. పాండురంగారావు, సి. ఎస్. గోవిందు (సంయుక్త కార్యదర్శులు), జి. వి. రమణ (కోశాధికారి), 17గురు కార్యవర్గ సభ్యులు.

తారాసింగ్‌తో మంతనాలకు హిందూ నాయకుల ప్రయాణం

న్యూఢిల్లీ, ఆగస్టు 28

అకాలీ నాయకుడు మాస్టర్ తారాసింగ్ చే ప్రాయోపవేశం విరమింపజేసే ప్రయత్నాల నిమిత్తం యీ ఉదయం ఇక్కడ నుండి ప్రత్యేక విమానంలో నలుగురు హిందూ నాయకుల ప్రతినిధి వర్గము అమృతసర్ వెళ్ళింది. ఈప్రతినిధి వర్గములో మౌళిచంద్రశర్మ, మహంత్ దిగ్విజయనాథ్, కె. ఎం. మున్షీ, పంజాబ్ శాసన సభ్యుడు చౌదరి కర్తార్ సింగ్‌లున్నారు. వీరి వెంట పాటియాలా మహారాజా ప్రత్యేక ప్రతినిధి కర్నల్ గురుదయాళ్ సింగ్ ధిల్లాన్ కూడా వెళ్ళారు. వీరు తిరిగి సాయంత్రానికే ఢిల్లీకి తిరిగి వస్తారట.

మాస్టర్ తారాసింగ్ ప్రాయోపవేశం నేడు 14 వ దినములో ప్రవేశించింది. ఆయన చాలా నీరసముగా ఉన్నారు. రాత్రి ఆయనకు సరిగా నిద్ర పట్టలేదు.

తారాసింగ్ ప్రాయోపవేశాన్ని ప్రతికూలిస్తూ ఆదేరోజున (14 దినాల క్రితము) ప్రాయోపవేశం ప్రారంభించిన యోగిరాజ్ సూర్యదేవ్ పరిస్థితి కూడా తీవ్రముగానే ఉంది. ఆయన తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతున్నారు. రాత్రి ఆయనకు కూడా నిద్ర సరిగా పట్టలేదు.

.....

డన్‌లాప్ రబ్బర్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ వీడ్కోలుసభ

హైదరాబాదు, ఆగస్టు 28

డన్‌లాప్ రబ్బర్ కంపెనీ (ఇండియా) మేనేజింగ్ డైరెక్టర్ జాన్ లక్కమ్ లండన్‌లోని డన్‌లాప్ సంస్థలో పనిచేయడానికై వెళ్ళుతున్న సందర్భంగా హైద్రాబాద్, సికింద్రాబాద్ మోటార్ సైకిల్ డీలర్లు వీడ్కోలు సమావేశాన్ని మొన్న ఏర్పాటుచేశారు.

ఇండియాలో గత 27 సంవత్సరాలుగా వీరుచేసిన సేవను ప్రస్తుతిస్తూ డాక్టర్ బి. దాల్వాని మోటార్ హౌస్ ఇండియా చిలిల్ దాస్ మెహతా గోవిందరావు ఇమ్రాన్ అలి ప్రభృతులు ప్రసంగించిన వెంట జాన్ లక్కమ్ సముచితమైన రీతిగా సమాధాన మిచ్చారు. భారతదేశంలో రోడ్డు రవాణా వ్యవస్థ అభివృద్ధి చెందుతున్నందున ఈ పరిశ్రమకు సంబంధించిన మార్కెట్ ఇంకా విస్తృతమవుతున్నదని మోటార్ సైకిల్ డీలర్లకు మంచి అవకాశాలు కలవని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎస్. ఎల్. జుంజున్‌వాలా హిందుస్థాన్ మోటార్సు లిమిటెడ్ సేల్స్ మేనేజర్ కూడా పాల్గొన్నారు. (స్వ.వి.)



పాటియాలాలోని జాతీయ క్రీడా సంస్థలో శిక్షణ పొందుతున్న కొందరు పారలెల్-బార్‌తో కసరత్తు చేస్తున్న దృశ్యం.

ప్రభుత్వశాఖల సమన్వయ సంఘ మొదటి సమావేశం

1960-61 సంవత్సర పథకాల పరిశీలన

హైద్రాబాద్, ఆగస్టు 28

పంచాయత్ రాజ్ నగర ప్రాంతాల అభివృద్ధిపై ప్రభుత్వ శాఖల సమన్వయ సంఘం మొదటి సమావేశం నిన్న ప్రణాళికా మంత్రి శ్రీ పి. రంగారెడ్డి అధ్యక్షతన సచివాలయ భవనములో జరిగింది.

పంచాయతులను పటిష్ఠంచేయుట, జిల్లా పరిషత్తులు, పంచాయతులకు సహాయం, నగర ప్రాంతాల అభివృద్ధి, ప్రసారం, ప్రచారం, గణాంకసేకరణలకు సంబంధించిన 1960-61 సంవత్సర ప్రణాళికా పథకాలను యీ సమావేశం పరిశీలించింది. స్థానిక పరిపాలన మంత్రి, ప్రధాన కార్యదర్శి, ప్రణాళిక, ఆర్థిక, మున్సిపల్ కార్యదర్శులు, స్థానిక పరిపాలనశాఖ డైరెక్టర్ సమావేశంలో పాల్గొన్నారు.

పైన తెలియ జేయబడిన వివిధ కార్యక్రమాలకు 41 పథకాలు ప్రణాళికలో చేర్చగా 14 మాత్రమే మంజూరు చేయబడినవి. మంజూరు కాని పథకాలను త్వరగా మంజూరు చేయాలని శ్రీ రంగారెడ్డి ఈ సందర్భమున ఆయా ప్రభుత్వశాఖలనాదేశించారు. ఈ సంవత్సరం ఖర్చుగూడ చాలా తక్కువే అయింది. అందుకు కారణం పథకాలను ఆలస్యంగా అమలు పరచుటేనని తెలిసింది. ఇది కేవ క్రమశిక్షణ మొదటి సంవత్సరమైనందున యీ సంవత్సరం తలపెట్టబడిన పథకాలకు మంజూరీచ్చేందుకై రాష్ట్రప్రభుత్వం గత మాసంలోనే కేంద్ర మంత్రులచే కోరబడిందట. ఏది ఎట్లున్నా ఖర్చును కూడ క్రమంగా పెంచుమని ప్రణాళికా మంత్రి ఆదేశించారు.

రు. 39.45 లక్షల కేటాయింపులో ఆంధ్రకు 24.90, తెలంగాణకు 14.55 లక్షలు లభించాయి. గ్రామ పంచాయతులకు ఋణాలిచ్చేందుకై ఆంధ్రకు 3.40 లక్షలు, తెలంగాణకు 2.10 లక్షలు కేటాయించబడినవి. స్థానిక పరిపాలన డైరెక్టర్‌కు ఆంధ్రప్రాంతం నుండి యింతవరకు 3.18 లక్షల ఋణాలకై దరఖాస్తులందాయి. తెలంగాణలో అట్టి దరఖాస్తులింత వరకు రాలేదట. నగర ప్రాంతాల అభివృద్ధికై ఆంధ్రకు 5.27 లక్షలు, తెలంగాణకు 2.96 లక్షలు, గ్రామీణ ప్రసారానికి ఆంధ్రకు 2.51 లక్షలు, తెలంగాణకు 1.08 లక్షలు, పంచవర్ష ప్రణాళికల సారస్వతాన్ని ప్రచురించుటకు 30 వేలు, రాజేంద్రనగర్‌ను టౌన్‌గా మార్చేందుకై రు. 1 లక్ష కేటాయించబడినవి.

సీనియర్ అధికారులకు శిక్షణ నిచ్చేందుకై ఒక కేంద్ర సంస్థను రాజేంద్రనగర్ లో యేర్పాటు చేయు విషయమై కేంద్ర ఉపమంత్రి శ్రీ వి. ఎస్. మూర్తి ప్రణాళికా మంత్రి శ్రీ రంగారెడ్డితో సమావేశానికి పూర్వం కలిసి చర్చించారు. సహకార నేద్యాన్ని గూర్చి కూడ వారిద్దరు చర్చించారు.

—

శ్రీమతి సిరిమావో బండారు నాయకే

కొలంబో, ఆగస్టు 28

సింహళ ప్రధాన మంత్రిణి శ్రీమతి సిరిమావో బండారు నాయకే తటస్థ రాజ్యాల శిఖరాగ్ర సమావేశానికయి రేపు బెల్‌గ్రేడ్‌కు బయలుదేరి వెళ్ళుతున్నది. ఆమె తిరిగి సెప్టెంబర్ 11 న తిరిగి రాగలదు.

...—

ఆదిలాబాద్ కళాశాల విద్యార్థి సంఘ ప్రారంభం

ఆదిలాబాదు, ఆగస్టు 28

ఆదిలాబాదు ఆర్ట్సు మరియు కామర్స్ కళాశాల విద్యార్థి సంఘానికి గత 19 న జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ రంగారావు పతాకావిష్కర్ ప్రారంభోత్సవము జరిపారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఎస్. ఏ. శాస్త్రి సభకధ్యక్షతవహించారు. విద్యార్థుల సంఘాధ్యక్షులు శ్రీ శ్రీనివాస్ స్వాగతము చెప్పారు. విద్యార్థి సంఘ సలహాదారు శ్రీ శర్మ యీ సంవత్సరము తలపెట్టిన కార్యక్రమాలను వివరించారు.

కటాంగా కీలక కేంద్రాలన్నీ సమితి కైవసం

కటాంగాలోని ఐరోపీయ సైనికాధికారుల్ని బహిష్కరించేందుకు సమితి చర్య ప్రారంభం

ఎలిజబెత్‌విల్, ఆగస్టు 28

కటాంగా సేనల్ని వారికి అండగా ఉన్న ఐరోపీయ అధికారుల్ని నిరాయుధుల్ని చేయడానికై ఈ ఉదయం ఉపక్రమించిన ఐక్యరాజ్యసమితి దళాలు కటాంగాలోని అన్ని కీలక కేంద్రాలనూ స్వాధీన పరచుకున్నాయని సమితి కార్యక్రమం సంతృప్తికరంగా సాగుతున్నదనీ సమితి అధికారి యిక్కడ ప్రకటించాడు.

నేటి తెల్లవారుజామునుండే సమితి సేనలు ఎలిజబెత్‌విల్‌లోని అన్ని రహదార్లను తంతి తపాలా కార్యాలయాలను స్వాధీనం చేసుకోడమేకాక కటాంగా ప్రభుత్వ శాఖల్ని కూడా ఆక్రమించుకున్నాయని రాయిటర్స్ వార్త. సమితి సేనలు కటాంగా రాజధానిలోని కేంద్ర పోస్టాఫీసును ఆక్రమించుకొని అన్ని కమ్యూనికేషన్లను నిలిపివేశాయి. ప్రయివేటు టెలిఫోన్ కాల్స్ కూడా నిలిపి వేయబడ్డాయి.

సాయుధ శకటాలలో సాయుధ సైనికులునగరంలో ఎల్లెడలా కావలా కాస్తున్నారు. నగరం ప్రశాంతంగానే ఉన్నట్లు వార్తలు చేరాయి.

నేడు యీ కటాంగా నిరాయుధీకరణ కార్యక్రమంలో సాయుధ భారత, ఐరిష్, స్వీడిష్‌దళాలు పాల

మెసర్స్ కల్వ సూర్యనారాయణ

ఉస్మాన్‌గంజ్, కమిషన్ ఏజంటు

ఫోన్ నెం. 4412

హైదరాబాద్, ఆగస్టు 28

(క్వింటల్ ధరలు)

క్వింటల్ అంటే 100 కిలో గ్రాములు	
పాలకుర్తి బియ్యం	56-55 61-00
గుజ్జలు "	61 00 63-00
నెం. 19 నెంబర్లు	56-00 58-00
దొడ్డు బియ్యం	53-00 57-00
గర్కులు	63-00 68-00
నానకరాలు	61-00 63-00
ఇంగారుతీగెలు	63-00 65-50
గొట్టెబియ్యం	52-00 54-00
24 నెంబర్లు	64-00 66-00
ఎస్.కె.కె. బియ్యం	64-00 65-00
కొత్తసాంబర్లు	65-00 72-00
పాతసాంబర్లు	68-00 73-00
కుసుమబియ్యం	61-00 73-00
పచ్చజొన్నలు	82-87 83-87
చట్టిజొన్నలు	83-00 84-87
తెల్లజొన్నలు	84-75 87-00
వసువు	116-00 120-00
కందులు పెద్దవి	43-00 44-00
కందులు చిన్నవి	85-00 86-00
మినుములు	47-00 51-00
సెనగలు	44-50 47-00

నేడు 3వ రోజు వేలం

ఉ॥ 10-00 గంటలకు

కీర్తిశేషులైన నవాబ్ సాలార్ జంగ్ బహదూర్ చే సేకరించబడిన అమూల్యమైన వస్తువులను 1961 ఆగస్టు 29, 30 తేదీలు మంగళ, బుధవారములలో దివాన్ దేవిడి పబ్లిక్ స్కూల్ నందు వేలం చేయబడును.

జె. మూసా అండ్ సన్స్,

ప్రఖ్యాత ప్రభుత్వ, పబ్లిక్ ఆక్షనీర్స్

దివాన్ దేవిడి, ఫోన్: 5111.

8 వ శతాబ్దపు దేవాలయం

కాన్పూర్, ఆగస్టు 28

కాన్పూర్ గ్రామంలో 8వ శతాబ్దానికి చెందిన ఒక శివునిదేవాలయం కనిపించింది. ఇటుకలతో కట్టబడిన యీ దేవాలయం గంగానదికి సమీపంగా ఉన్న మారుమూలస్థలంలో కనిపించింది పురాతనవస్తుపరిశోధక ప్రవీణులు దీనిని దర్శించి కాలనిర్ణయం చేశారు.

(నెఫెన్)

పెసలు	86-00 88-10
పులవలు	84-00 86-00
బెల్లం	28-00 88-50
మిరపకాయలు	85-00 125-00
చింతపండు	70-00 85-00
పుల్లిగడ్డ	80-00 85-25
యెల్లిగడ్డ	75-00 85-00
తెల్ల నువ్వులు	110-00 120-00
ఆముదాలు	62-00 64-00
ధనియాలు	70-00 75-00
కుసుమలు	49-00 50-00
యిలాతిపల్కు పెద్దది	118-00 120-00
యిలాతికాయ సం॥కి	84-00 88-00
జన్సి గోధుమలు	50-00 58-00
శర్బతి గోధుమలు	48-00 54-00
పత్తిగింజలు	84-00 87-00
కందిపప్పు పెద్దది	57-00 60-00
కందిపప్పు చిన్నది	51-00 54-00
సెనగపప్పు	53-00 55-00
మినుపపప్పు	70-00 79-00
పెసరపప్పు	56-00 57-00
పల్కునూనె 10 కిలో	21-37 21-50
ధకల్ని పిండి	42-00 24-12
ఆనుములు	41-00 47-00

ఈప్రకారము యీరోజు అయిన ధరలువాగ్రాయించినాము. గిట్టినవరకులు పంపవచ్చును తెప్పించుకోవచ్చును.

వెండి బంగారు ధరలు

సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య సిద్దంబర్ బజారు

ఫోన్ నెం. 4890.

హైదరాబాదు, ఆగస్టు 28

బంగారము	144-50
ఆశోక్ చీపులు	144-75
నవరన్	95-00
వెండి 100 తు.	237-00
చిల్లర	2-40

స్వాతంత్ర్యోత్సవ వార్తలు

తుక్కుగూడలో

తుక్కుగూడ (తా॥ ఇబ్రాహీం పట్టణము) గ్రామమందు స్వాతంత్ర్య దినోత్సవము దిగ్విజయముగా జరుపబడినది. ఉదయమున ప్రభాతఫేరి జరుపబడినది. తరువాత పాఠశాలయందు శ్రీ మహ్మదు జహాంగీరు పతాకారోహణము గావించిరి. పాఠశాల బాలభట సంఘము వారి వివిధములగు క్రీడావిన్యాసములను ప్రజలు ఉత్సాహముతో తిలకించిరి. దాదాపు గ్రామములోని ఆబాలగోపాలమంతా జండా వందనమునకు హాజరయిరి. ఇబ్రాహింపట్టణ బ్లాకు ఉపాధ్యక్షులగు శ్రీ యం. నారాయణగౌడ్ సమావేశమును ఉద్దేశిస్తూ గ్రామ ప్రజలంతా ఐకమత్యముతో ప్రభుత్వముతో సహకరించి, గ్రామాభ్యుదయము గావించవలెనని నుడివిరి. తరువాత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ వి. బ్రహ్మానందము స్వరాజ్య పోరాటాన్ని క్లుప్తముగా వివరిస్తూ, సాధించిన స్వరాజ్యమును, సురాజ్యముగా తీర్చిదిద్దుకోవలసిన బాధ్యత మనపై గలదని తెలిపిరి. శ్రీ బాలాప్రసాదుశుక్ల మహేశ్వర మండలి గాంగ్రెసు కార్యదర్శి, శ్రీ యం. నర్సింహారెడ్డి సహా యోపాధ్యాయులు ప్రసంగించిరి.

గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు జండా వందనము జరుపబడినది. పాలసరఫరా కేంద్రము ఎదుట శ్రీ రెడ్డి నారాయణరెడ్డి పతాకారోహణము గావించిరి. తదుపరి గ్రామ ప్రజలకు పాఠశాల విద్యార్థులందరికి మిఠాయి పంచిపెట్టబడినది.

లింగాలలో

గ్రామపంచాయతీ కమిటి తాలూకా చెన్నూరు జి. ఆదిలాబాదు లింగాలగ్రామ పంచాయతీ కమిటి యాజమాన్యమున స్వాతంత్ర్య దినోత్సవం చాలా వైభవముగా జరుపబడినది. ఉదయం 7 గంటలనుండి సాయంత్రం 7 గంటలవరకు స్కూలు పిల్లల ఆటల పోటీలు మరియు యువజనుల ఆటలపోటీలు నిర్వహింపబడినవి. ఉదయం ప్రభాత్ ఫేరి, పతాక వందనంనాటి కార్యక్రమాల్లో ముఖ్యమైనవి.

సాయంత్రం 7 గంటలకు బహిరంగ సభకు శ్రీ పులిరామన్న అధ్యక్షత వహించి ఆటల పోటీలలో గెలిచిన పిల్లలకు మరియు యువజనులకు బహుమతులు పంచిపెట్టినారు. రాత్రి 8 గంటలనుండి 11 గంటల వరకు వినోదకార్యక్రమముండింది.

కేతిరెడ్డిపల్లిలో

పాదునగరం తాలూకా కేతిరెడ్డిపల్లి గ్రామములో గ్రామ పంచాయతి సరుపంచుగారి అధ్యక్షతలో ప్రభాత్ ఫేరి మరియు ఝుండా వందనము జరుపబడినవి. ప్రాథమిక పాఠశాల ఆవరణలో శ్రీ శంకరరావు (ప్రధానోపాధ్యాయులు) పతాకారోహణము గావించారు. సాయంకాలము పిల్లలకు ఆటల పోటీలు జరిపి గెలుపొందినవారికి బహుమతులు కూడ పంచబడినవి.

పెద్ద ఉప్పలలో

పెద్ద ఉప్పలలో భారత్ వికాస్ గ్రంథాలయాధ్వర్యమున స్వాతంత్ర్యోత్సవము జరుపబడింది.

గంథాలయ కార్యదర్శి శ్రీ జి. సీతారామశర్మ పతాకమునావిష్కరించారు ఆ తర్వాత యితర చోట్ల బి. శంకరయ్య (సర్ పంచ్) జె. మల్లయ్య (ఉప సర్ పంచ్) జండా వందనం జరిపారు.

తక్కళ్ళపల్లిలో

జగిత్యాల తాలూకా తక్కళ్ళపల్లి (నందిగిరి)లో శ్రీ మోహన్ రెడ్డి (సర్ పంచు) జండావందనం జరిపారు. అదే రోజు స్థానిక ప్రాథమిక పాఠశాల జూనియర్ బేసిక్ పాఠశాలగామార్చబడింది. సాయంత్రం బహిరంగసభలో పలువురు ప్రముఖులు ఉపన్యసించారు.

ఆలూరులో

జడ్చర్ల బ్లాక్ ఆలూరు గ్రామ పంచాయత్ కార్యాలయములో శ్రీ ఆలూరు వెంకట్రావుగారు పతాకాన్ని ఎగురవేశారు. ఆతర్వాత ప్రాథమిక పాఠశాల ప్రాంగణమున శ్రీ రాఘవేంద్రరావు పతాకారోహణ గావించిరి. ప్ర. ఉపాధ్యాయులు శ్రీ డి. చెన్నారెడ్డి, న. ఉపాధ్యాయులు జి. ఆంజనేయులు యీసందర్భమునఉపన్యసించారు.

పర్కాలలో

తాలూకా ఆజంనగరము పర్కాల గ్రామములో స్వాతంత్ర్య దినోత్సవ సందర్భమున ఉదయము గం. 4 కి బడి పిల్లలతో ప్రభాత ఫేరి, ఆతర్వాత త్రివర్ణ పతాకవందనము జరుపబడినది. ప్రభుత్వ పాఠశాలలో సర్ పంచు అధ్యక్షతన సమావేశమేర్పాటు చేయబడింది. టీపార్టీ, మధ్యాహ్నం బడిపిల్లలకు ఆటలపోటీలు నిర్వహింపబడినవి. సాయంత్రము స్వాతంత్ర్య దినోత్సవ బుర్రకథ, నాటక ప్రదర్శనతో కార్యక్రమం ముగిసింది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం యావత్తునా యీయేడాది భారత స్వాతంత్ర్య దినోత్సవాలు అత్యుత్సాహముతో జాతీయ సమైక్యతా సమగ్రతల పరిరక్షణావశ్యకతను ప్రజలు గుర్తించిన వాతావరణంలో జరిగాయి. పత్రికపట్ల అశేషాదరంతో దాదాపు ప్రతిగ్రామం నుండి ప్రతిసంస్థనుండీ తమ స్వాతంత్ర్య దినోత్సవ వార్తల్ని పలువురు అందజేశారు. వాటిని సంక్షిప్తపరచి యీ వరకే అనేకం ప్రకటించి ఉన్నాము. స్థలా భావంవల్లను వార్తాప్రాముఖ్యం దూరమై పోతున్నందువల్లను ఉత్సవాలు జరిగిన ఆయా ప్రదేశాల్ని మాత్రమే ఇప్పుడు ఇవ్వగలుగుతున్నాం—సం"

మెదక్ జిల్లా అందోలు తాలూకా ఉత్తులూరు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోను, ఇబ్రాహీంపటం తాలూకా ముచ్చెర్ల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోను, మహబూబ్‌నగర్ జిల్లా అమిస్తాపూర్, ముసాపేట, గణపురం' జానంపేట, కొత్తకోట, మదునాపురము అమ్మాజిపేట, మానాజిపేట, భూత్పూర్, అన్నసాగర్, తాడికొండ, కోసిగి, బాలానగర్, బస్వాయపల్లి, మామిడిమాడగ్రామాల్లోను, ఆసిఫాబాద్, తాలూకా అడాగ్రామంలోను, పర్గితాలూకా నస్కల్ ప్రాథమిక పాఠశాలలోను స్వాతంత్ర్యవేడుకలు జరుపబడినవి.

ఈ దిగువ గ్రామాల్లో కూడా స్వాతంత్ర్యదినోత్సవాలు వివిధసంస్థలు వివిధపాఠశాలల్లో నిర్వహింపబడ్డాయి.

జాలిగామ ప్రాథమిక పాఠశాల, వనపర్తి ప్రభుత్వ హైస్. ఎస్. ఎస్. బేసిక్ ట్రేనింగ్ విభాగం, వెల్లుట్ల గ్రామపంచాయతి. పటన్‌చేరు సమీపానగల రామేశ్వర బండా గ్రామం. నిర్మలలోని సోమక్షత్రియ సంఘము, గుమాస్తా సంఘాలు, కర్నూలు జిల్లా డోన్ తాలూకా గోవర్ధనగిరి పంచాయతి, కుందారం గ్రామపంచాయతి, ఆదిలాబాదు జిల్లాలోని సుంకిడి గ్రామ పంచాయతి, దొంతి గ్రామ పాఠశాల, ఇబ్రాహింపట్నము తాలూకాలోని దొంతి గ్రామం, భువనగిరి తాలూకా ఉంగుటూరు గ్రామ పంచాయతి, కరీంనగర్ జాతీయ యువజన మండలి మరియు సరస్వతీ గ్రంథాలయం, అందోల్ తాలూకా మాసాపేట, మెదక్ జిల్లా ధార్పల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, నుస్తులాపురం మండల కాంగ్రెసు కమిటీ, ఘనపురం సమితి క్రింది తాటికొండ గ్రామం, నంగారెడ్డి తాలూకా కందిగ్రామం, సిద్దిపేట ప్రభుత్వ గ్రంథాలయ శాఖ, భువనగిరి గ్రామం, ఖమ్మం.నల్లగొండ జిల్లా వల్లాల గ్రామము, గునుగల్లు ప్రభుత్వ జూనియర్ బేసిక్ పాఠశాల. గద్వాల తాలూకాలోని దరూరు, చింత రేవుల, భీంపురం, పాతపాలెం, రేవులపల్లి గ్రామాలు, విశాఖపట్నం తాలూకా బంట్వారం గ్రామం, గురజాడ పంచాయతి సమితి, ఇబ్రాహింపట్నం తా॥ముఖలప్రభుత్వప్రాథమిక పాఠశాల, శాయంపేట గ్రామం, అత్మకూర్, మిట్టదొడ్డి పంచాయతి, జెడ్చర్ల నూతన మాధ్యమిక పాఠశాల, తాండూరు విజయవిద్యా నిలయహైస్కూలు పర్గి తాలూకా ముజాహిద్ పూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల.

నల్లగొండ మాధ్యమిక పాఠశాల విద్యార్థి సంఘ ప్రారంభోత్సవము

నల్లగొండ, ఆగస్టు 28

నల్లగొండ మాధ్యమిక పాఠశాల ఆవరణలో పాఠశాల విద్యార్థి సంఘ ప్రారంభోత్సవము 21వ తేదీన జరుపబడెను. సమావేశమునకు శ్రీ టి. వెంకటనారాయణ (మునిసిపల్ చేర్మన్) అధ్యక్షత వహించిరి. పాఠశాల ప్రాధానోపాధ్యాయులు శ్రీ ఏ బలరామారావు స్వాగతోపన్యాసమిచ్చిరి. జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ సి. సోమసుందరం విద్యార్థి సంఘ ప్రారంభోత్సవముగావించిరి. వీరి సందర్భమున మాట్లాడుతు విద్యార్థులు తమ బాధ్యతలను గుర్తెరిగి భావిలో ఉత్తమ పౌరులగుటకు నేటి నుండే ఉత్తమ మార్గములవలంబించుటకు కృషి చేయవలెననిరి.

క్రొత్తగా ఎన్నుకోబడిన విద్యార్థి సంఘ అధ్యక్షులు శ్రీ ఎం. రామయ్య తమ సంఘ కార్యక్రమమును గూర్చి వివరించిరి.

సమావేశమునకు అధ్యక్షత వహించిన శ్రీ వెంకట నారాయణ మాట్లాడుతు విద్యార్థులు తమసంఘముద్వారా కేవలము అనుత్తీర్ణులైన విద్యార్థుల గురించి, ఫీజుల గురించియే పోట్లాడక విద్యార్థుల విద్యాభివృద్ధికి వివిధ మార్గములలోచించవలయునని నుడివిరి.

విద్యార్థి సంఘ కార్యదర్శి శ్రీ కె. బుచ్చిరెడ్డి కృతజ్ఞతల సమర్పణతో సమావేశము ముగిసినది.

నల్లగొండ డి. సి. సి. కార్యవర్గ సమావేశము

నల్లగొండ, ఆగస్టు 28

నల్లగొండ జిల్లాలోని అసెంబ్లీ, పార్లమెంటరి నియోజక వర్గాలలో కాంగ్రెసు అభ్యర్థులను నిర్ణయించుటకు జిల్లా కార్యవర్గ అభిప్రాయము సేకరించుటకు ఆగస్టు 31 వ తేదిన జిల్లా కాంగ్రెసు కార్యాలయములో సమావేశము యేర్పాటుచేయబడినది. ఈ సమావేశములో ప్రదేశ్ ఎన్నికల పరిశీలకులు శ్రీ. యం. భోజిరెడ్డి (యం. యల్. సి.), శ్రీ వెంకటనర్సింహ్మాచారి (యం. యల్. సి.) పాల్గొనెదరు.

.....

పోతారెడ్డిపేటలో హరిజనుల సమావేశము

సిద్దిపేట, ఆగస్టు 28

సిద్దిపేట తాలుకా పోతారెడ్డిపేట గ్రామములో యీనెల 26 న స్థానిక గ్రామపంచాయతి ఆవరణలో శ్రీ బి. బాలరాజయ్య ఉప సర్పంచు అధ్యక్షతన స్థానిక హరిజనుల సమావేశము జరిగినది. అందు మెదక్ జిల్లా హరిజన సేవక్ సంఘ ఆర్గనైజర్ శ్రీ కె. చంద్రమౌళి హరిజనుల నుద్దేశించి ఈనాడు అంటరాని తనంతో మనలో మనము ద్వేషించుకొనుట తగదని దీని వల్ల జాతికే కళంకము కలుగుననియు హరిజనులు తమకుతామే తక్కువ వాళ్ళమని అచుకొనుట కుమిలిపోవుట తగదనిరి. సమావేశాధ్యక్షులు మాట్లాడుతు హరిజనులు కుమిలిపోకుండ చూడవలసిన బాధ్యత కేవలము హరిజనులపైనేగాక యావత్తు ప్రజలపై కలదనిరి. తర్వాత అధ్యక్షుల కృతజ్ఞతతో సభ ముగిసెను.

బేలాపూర్‌లో ప్రార్థనా సమావేశం

హైదరాబాదు, ఆగస్టు 28

బేలాపూర్ ఎర్రమంజిల్ లోగాంధి స్మారకనిధి ఆధ్వర్యముననిన్నప్రార్థనా సమావేశం జరిగింది. తత్వప్రచారక్ శ్రీ ఎస్. బాలసుందరమ్ సామూహిక ప్రార్థనలు, వివిధ మతాలకు చెందిన వారు ఐక్యంకావటాన్ని గూర్చి ఉపన్యసించారు. గాంధీజీ బోధించిన సర్వ ధర్మ సమానత్వమును గూర్చి ఆయన వివరిస్తూ గాంధీగారు బోధించిన సత్య, అహింసా సిద్ధాంతాలననుసరించాలని కోరారు.

చర్చలో శ్రీ యుతులు ఆర్. సుధాకర్, రాజమల్లయ్య, పద్మారావు, రాజయ్య, తదితరులు పాల్గొన్నారు శ్రీ హెచ్. మల్లయ్య ధన్యవాదాలతో సభముగిసింది.

నవంబర్ 8న ఉదయం 7 గంటలకు పంజగుట్ట ప్రార్థనాహాల్ లో ప్రార్థనా సమావేశం జరుగ గలదు.

అమెరికాకు ఇండియా చక్కెర ఎగుమతి

ఇండియా ఎగుమతులు వృద్ధికాగలవని రాయబారి గాల్‌బ్రైత్ ఆశాభావం

కలకత్తా, ఆగస్టు 28

భారతదేశంనుంచి అమెరికా పంచదార దిగుమతి చేసుకోటానికి ఇటీవల ఈ రెండు దేశాల మధ్య జరిగిన ఒప్పందము ప్రకారం మొదటి కిత్తాగా ఒక నౌక చక్కెర వేసుకొని గతవారంలో బయలుదేరుతున్న సందర్భంలో అమెరికా రాయబారి జాన్ కెనెత్ గాల్‌బ్రేత్ అభినందనలు తెలుపుతూ "విదేశాలకు భారతదేశ ఎగుమతులు ఇతోధికంగా జరగటానికి ఇది నాంది అవుతుంది" అని అన్నారు.

ఈ మొదటి నౌక గత వారంలో బయలుదేరిన సందర్భంగా కిడ్డర్ పూర్ రేవులో జరిగిన ఉత్సవంలో కలకత్తాలోని అమెరికన్ కాన్సల్-ఇన్-చార్జి బూర్గిస్ బట్లర్ రాయబారి సందేశాన్ని చదివి వినిపించారు. ఈ ఉత్సవాన్ని ఇండియా ఆహార వ్యవసాయ శాఖ మంత్రి ఎస్. కె. పాటిల్ ప్రారంభించారు. పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి డాక్టర్ బి.సి రాయ్ అధ్యక్షత వహించారు. ఈ ఉత్సవానికి హాజరైన వారిలో ఇండియన్ షుగర్ మిల్స్ అసోసియేషన్ తాలూకు ఎగుమతుల విభాగం చైర్మన్ ఎస్.ఎస్.కనోరియా ఈ అసోసియేషన్ మేనేజరు ఆర్.వి. సుబ్రహ్మణ్యన్, ఢిల్లీలోని అమెరికా రాయబార కార్యాలయంలో సీనియర్ ఎగ్రికల్చరల్ ఎటాషి హారోల్డ్ డేడిడ్ ప్రభృతి ప్రముఖులున్నారు.

ఈ సంవత్సరాంతంలోపుగా ఇండియా అమెరికాకు 2,25000 షార్ట్ టన్నుల పంచదార ఎగుమతి చేయటానికి అంగీకరించబడినట్లు ఇదివరకే ప్రకటించబడింది. ఈ ఎగుమతి వల్ల 12 కోట్ల రూపాయలకు సమానమైన డాలర్ ద్రవ్యం లభిస్తుంది. అంతేకాక, శ్రీ కనోరియా చెప్పినట్టు, "దేశంలోని వినియోగదార్లకు స్థిరమైన ధరలకు తప్పకుండా చక్కెర లభిస్తుంది. చెరుకు రైతులకు, కార్మికులకు, వ్యాపారులకు, స్వీట్లు తయారు చేసేవారికి, దీని సంబంధమైన అనుబంధ పరిశ్రమలవారికి, వాటి వినిమయదార్లకు ఇందువల్ల ప్రయోజనం కలుగుతుంది."

ఎం.ఎ. ఎఫియోన్ నికలస్ అనే నౌక తొలికిత్తాగా 11,000 టన్నుల పంచదార అమెరికాకు తీసుకు వెళ్ళుతున్నది. దీనితో ఇండియా చక్కెర ఎగుమతిచేసే దేశంగా స్థిరపడటం ప్రారంభం అవుతుంది. రాయబారి గాల్‌బ్రేత్ సందేశం ఇండియా అభివృద్ధిపట్ల అమెరికా ఆసక్తినీ, ఈ దేశం పట్ల, దాని అభివృద్ధి పట్ల ఈ ప్రసిద్ధ ఆర్థికవేత్త-రాజకీయ వేత్తకు గల ప్రగాఢ ఆసక్తినీ వ్యక్తపరుస్తున్నది.

.....

భారతదేశం సర్వే

కేంద్ర ప్రభుత్వ ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 28

శాస్త్ర పరిశోధనా, సాంస్కృతిక వ్యవహారాల మంత్రిత్వ శాఖలోని వారు భారతదేశం సర్వేశాఖకు సంబంధించి నెలకొల్పదలచిన సమీక్షక సంఘం విషయమై పత్రికలలో కొన్ని తప్పుడు వార్తలు పడ్డాయనీ, భారత దేశం సర్వే శాఖలో జరిగిన కృషిని మదింపు చేయడానికి ప్రణాళికా పద్ధతుల కారణంగా పెరిగిన పనిని నిర్వహించ గలందులకై తీసుకొన వలసిన చర్యలను సిఫార్సు చేయడానికి, ఒక సమీక్షక సంఘాన్ని నెలకొల్పాలని భారత ప్రభుత్వం నిశ్చయించిందనీ, కేంద్ర శాస్త్ర పరిశోధనా సాంస్కృతిక వ్యవహారాల మంత్రిత్వశాఖ ఒక పత్రికాప్రకటనలో వెల్లడించింది. పార్లమెంటు అంచనాలసంఘం చేసిన సిఫార్సును అనుసరించి సమీక్షక సంఘాన్ని నెలకొల్పాలని నిర్ణయించడం జరిగినట్లూ ఈసంఘంలో ఎవరిని నియమించాలి? ఏవిషయాలు విచారించాలి? అనేది యింకా నికర పరచ లేదనీ క్రిందటిసారి ఇలాంటి సమీక్షక సంఘాన్ని 1954 లో నియమించడం జరిగిందనీ ఇలాంటి సమీక్షక సంఘాలను ఇదివరకు అనేక డిపార్టుమెంటుల విషయంలో ఏర్పాటుచేయడం జరిగిందనీ, సాంకేతిక సిబ్బంది సామగ్రి కొరత గా ఉన్న భారతరైల్వే డిపార్టుమెంటు ప్రశంసనీయమైన కృషి చేసిందనీ ఈపత్రికా ప్రకటనలో పేర్కొనబడింది.

.....

ఇంగ్లీషు కాలువపైగా వంతెన నిర్మించేందుకు ఫ్రెంచి క్రొత్త పథకం

ప్యారిస్, ఆగస్టు 28

ఫ్రాన్సు, బ్రిటన్ దేశాలకు మధ్య ఇంగ్లీషు కాలువమీద 23 మైళ్ళపొడవు వంతెన నిర్మించేందుకు ఒక క్రొత్త పథకం వచ్చే నెలలో ఫ్రెంచి ప్రభుత్వానికందజేయబడుతుంది. (నెఫెన్)

శ్రీ మార్కండేయస్వామి వారి ఉత్సవం

పద్మశాలి యువజన సంఘం (పాలిబండ) ఆధ్వర్యమున సుల్తాన్‌షాహిలో మార్కండేయస్వామి వారి 8వ వార్షికోత్సవము నిన్న జరిగినది. ఉదయము శ్రీమాన్ పండిత గణపత్‌రావుజండా వందనము గావించారు. హోమము జరిగిన తదుపరి పద్మశాలీయులందరు యజ్ఞోపవీతములను ధరించిరి. సాయంత్రము ప్రారంభమైన శ్రీ మార్కండేయ స్వామి వారి ఊరేగింపులో దాదాపు 5 వేల మంది, 4 భజన మండలులతో పాల్గొనిరి. ఈ ఊరేగింపు గౌలిపురం, జేలచందూలాల్, పాలిబండ, లాల్‌దర్వాజా నుండి మరల సుల్తాన్‌షాహి జేరెను. అనంతరము ప్రభుత్వ సమాచారశాఖచే చలనచిత్ర ప్రదర్శనము యేర్పాటుచేయబడినది.

ఆర్ట్సు అండ్ కామర్స్ కళాశాల స్టూడెంట్స్ యూనియన్ ఎన్నికలు

ఆర్ట్సు అండ్ కామర్స్ కళాశాల స్టూడెంట్స్ యూనియన్ ఎన్నికలలో ఈదిగువ పేర్కొనబడినవారు కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకొనబడినారు:

యం. యం. బేగ్ (ఎం ఏ. ఫైనల్) అధ్యక్షులు. రాములు (బి.ఏ ఫైనల్) ఉపాధ్యక్షులు, శ్రీ గోపాల్ ఇవానీ బి.కాం. ఫైనల్ - కార్యదర్శి, వై. కిషన్ రావు(బి ఏ.2వ సం) సంయుక్త కార్యదర్శి, మిస్ ఫాతిమాయాస్మిన్ లేడీస్ వైస్ ప్రెసిడెంటు.

సర్ బెర్నార్డు లోవెల్‌కు బహుమతి

లండన్, ఆగస్టు 28

బ్రిటన్ దేశపు ప్రముఖ రేడియో ఖగోళశాస్త్రజ్ఞుడు, జోడ్రెల్ బోక్ రేడియో దూరదర్శిని యంత్రస్థాపనకి నిర్వాహకుడు అయిన సర్ బెర్నార్డు లోవెల్‌కి అంతర్జాతీయ ఖగోళ శాస్త్ర సంఘము వారు గుగ్గెన్‌హామ్ అంతర్జాతీయ "అస్ట్రానాటిక్" బహుమతిని గెలిచినట్లు నిర్ణయించారు.

ఈ బహుమతి పౌ 350 ల విలువ గలిగియుంటుంది. ఇలాంటి బహుమతిని ప్రతి సంవత్సరం "అస్ట్రానాటిక్స్" లో ఒక గొప్ప విషయాన్ని గత ఐదు సంవత్సరాల్లో కనిపెట్టిన వ్యక్తికివ్వబడుతుంది.

ప్రాథమిక పాఠశాల ప్రారంభోత్సవం

దేవరకొండ, ఆగస్టు 28

దేవరకొండలో ప్రాథమిక పాఠశాలకు పంచాయతి సమితి అధ్యక్షులు శ్రీ రంగారెడ్డి 24 వ తేదీన ప్రారంభోత్సవము చేశారు. విద్యాకమిటి అధ్యక్షులు శ్రీ కొండల్ రావు సమావేశమునకు అధ్యక్షత వహించిరి. నిర్బంధ విద్యను గురించి ప్రస్తావిస్తూ శ్రీ రంగారెడ్డి ప్రభుత్వము తలపెట్టిన ఈ మహత్తర కార్యక్రమముతో ప్రజలు సహకరించి జయప్రదం చేయుటకు విన్నవించిరి. శ్రీ సోమసుందరం (డి. ఇ. ఓ) విద్యారంగములో సాధించిన లక్ష్యములను సభికులకు తెల్పుతూ పాఠశాల అభివృద్ధికి తోడ్పడుటకు విన్నవించిరి. మరియు పిల్లలకు మధ్యాహ్న భోజనము ఏర్పాటు చేయాలని కోరిరి. ప్రధానోపాధ్యాయులు శ్రీ ఉమ్మయ్య వందన సమర్పణముతో సమావేశము ముగిసెను.

అటు తరువాత డి. ఇ ఓ స్థానిక ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను దర్శించి వివిధ సమస్యలపై చర్చ జరిపిరి. పంచాయతి సమితి ప్రెసిడెంట్ నిర్బంధ విద్య అమలు జరుపుటలో ఉపాధ్యాయుల కొరతను తీర్చుటకు అభ్యర్థించిరి. స్థానిక విజ్ఞాన భవనము లైబ్రరిని దర్శించి అభివృద్ధికి తగు చర్యతీసికొనుటకు బి. వెంకట్ స్వామి (ఎన్. ఇ. ఓ), నారాయణరెడ్డి ఇ. ఓ. యెడ్యుకేషన్) సలహానిచ్చిరి

ప్రకటన

ఇందు మూలముగా తెలియజేయునదేమనగా మా తండ్రి మ్యాకల బొడ్డయ్యగారికి మేము 4 గురు కొడుకులము. మాతండ్రికి 75 సంవత్సరములవయస్సు. వారికి మనస్థిమితములేక మాకుగల స్థిరాస్తులను విక్రయించుటకు ప్రయత్నం చేయుచున్నారు. గావున, అట్టి ఆస్తులను మా అనుమతిలేనిదియెవరేకాని కొనటం, వ, తాకట్టు పెట్టుకోవటం జరుపకూడదు. అట్లు జరిగినచో మేము జరిపే చర్యలకు వారే బాధ్యులగుదురు.

ఇట్లు

1. సిద్ది రామారెడ్డి,
2. వెంకటరెడ్డి,
3. వీరారెడ్డి,
4. ధర్మారెడ్డి.

పోచన్నపేట, తా॥ జనగామ

6వ సంయుక్త వారం!

విజయా ప్రొడక్షన్స్:

జగదేక వీరుని కథ

(తెలుగు)

సాగర్-హైదరాబాద్.

2-00, 6-00, 9-30 గం॥

అలంకార్-సికింద్రాబాద్.

2-30, 6-15, 9-30 గం॥

రామా మోహన్

వరంగల్. నిజామాబాద్

—విజయ విడుదల.

6 వ సంయుక్త వారము

ఎ. వి. ఎమ్స్:

ఛాయ

(హిందీ)

ప్రభాత్-హైదరాబాద్.

నేడు 3 ఆటలు: 2-45, 6-15, 9-30.

ప్యారడైజ్-సికింద్రాబాద్.

నేడు 2 ఆటలు: 6-15, 9-30

(Bahar)

నేటి నుండి 31 వరకు

ప్రతిరోజు సా॥ 2-30 గం॥

ప్రత్యేక ఆటలు.

ఇంటిగుట్టు

తా: ఎన్. టి. రామారావు, సావిత్రి, రేలంగి, ఆర్. నాగేశ్వర్‌రావు.

2 వ వారం

కమల్ టాకీస్

చాదర్‌ఘాట్.

నేటి రాత్రి నేటి రాత్రి

చేతనా ఫిలిమ్స్:

గుళ్ళో పెళ్ళి (తెలుగు)

తా॥ కృష్ణకుమారి, రమణమూర్తి, సూర్యకళ, బాలిష్, పార్వతి, రమాదేవి, చదలవాడ, మిక్కిలినేని, రమణారెడ్డి.

కమల్-హైదరాబాద్. రాజేశ్వర్-సికింద్రాబాద్.

ఆటలు: 6-15, మరియు 9-30.

—మహేశ్వరి పిక్చర్స్ విడుదల.

ఇదిగో సరిక్రొత్త

నేషనల్ ఎక్కో రేడియో

మోడలు 764 ధర రు. 280-75 మాత్రమే

ఎక్సైజ్ డ్యూటీతో సహా; పన్నులు అదనము!



నేడే ఏ నేషనల్-ఎక్కో రేడియో డీలరునైనా దానిని పెట్టమని వినండి!

సరిక్రొత్త నేషనల్-ఎక్కో-మోడలు యు.764 సెట్‌తో రేడియో ప్రసారములను వీనుల విందుగా వినవచ్చును. మీ నేషనల్-ఎక్కో డీలరువద్ద దానిని నేడే చూడండి. అది చూడ ముచ్చట వేస్తూ ఉంటుంది! దానిని వినండి. ఇంతవరకు యింత శ్రావ్యమైన ధ్వని వినలేదని మీరు ఒప్పుకొంటారు! ధర ఆశ్చర్యకరముగా తక్కువ అయినా దానికి సరిక్రొత్త అంశములన్నీ ఉన్నాయి.

మోడలు యు.764: ఎసి/డిసి సెట్. బంగారు రంగు తాపడములతో అందమైన, ప్లాస్టిక్ క్యాబినెట్. 5వాల్వులు 3 బ్యాండులు

మోడలు బి.764: డ్రై బ్యాటరీ సెట్. 4 వాల్వులు, 3 బ్యాండులు. రు. 280-75 ఎక్సైజ్ డ్యూటీతో సహా; పన్నులు అదనము

నేషనల్ ఎక్కో రేడియోలు శ్రేష్ఠమైనవి...అవి 'మాన్‌సూన్ సేజ్' చేయబడినవి!

జెనరల్ రేడియో & అప్లయన్సెస్ లిమిటెడ్

బొంబాయి • కలకత్తా • పాట్నా • మద్రాసు • బెంగుళూరు • ఢిల్లీ • సికిందరాబాదు.

అధికారం పొందిన డీలర్స్:

(1) కాళిదాస్ రేడియోస్ సుల్తాన్‌బజార్, హైదరాబాద్, ఫోన్: 4594

(2) కాళిదాస్ బి. పురోహిత్ 6642, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్, ఫోన్: 7292

(3) హైదరాబాద్ రేడియో హ

దేశంతోపాటు లోకం పోకడను గమనించాలి

వివేకవర్ధని కళాశాల విద్యార్థిసంఘ ప్రారంభోత్సవ సభలో శ్రీనీలం సంజీవరెడ్డి హితవు

హైదరాబాద్, ఆగస్టు 28

దేశంలో వచ్చే పరిణామాలను అర్థంచేసుకొనుటతోపాటు నవ్య ప్రపంచంలో రాజకీయ తదితర విషయాలలో కలిగే మార్పులను కూడా గమనించటమలవర్చుకోవాలని అఖిల భారత కాంగ్రెసు అధ్యక్షులు శ్రీనీలం సంజీవరెడ్డి విద్యార్థులకు నిన్న సలహా ఇచ్చారు. శ్రీనీలం సంజీవరెడ్డి గత రాత్రి వివేకవర్ధని కళాశాల విద్యార్థి సంఘానికి ప్రారంభోత్సవంచేస్తూచేసిన ప్రసంగంలో విద్యార్థులు ప్రస్తుత ప్రపంచంతో సంబంధము పెట్టుకోకుండా దూరంగా వుండ కూడదని హితవు చెబుతూ యిప్పుడు మనకళ్ళముందు అనేక అపూర్వ సంఘటనలు జరుగుతున్నాయన్నారు.

రష్యా మానవుని అంతరిక్షంలోకి పంపగలిగిందీనాడు ఆవిధంగా రోదసీ యానంచేసిన వ్యక్తి రోజులో 17వర్యాయములు భూప్రదక్షిణం చేశాడు. ప్రపంచ మీవాడు స్వల్ప వస్తువుగా రూపొందింది. దానితో పోలిస్తే భారత దేశము బహు స్వల్ప వస్తువుగా పేర్కొనబడుచున్నది. ప్రపంచంలో యేమూలైనా యేచిన్న సంఘటన జరిగినా దాని ప్రభావం భారతదేశం మీద కూడా ప్రసరిస్తుంది. ఈపరిస్థితులలో ప్రపంచంతో సంబంధాం పెట్టుకోకుండా యెవరూ దూరంగా వుండటానికి వీలులేదు. విద్యార్థులు రాజకీయాలలో ప్రత్యక్ష సంబంధాలు పెట్టుకొని వాటిలో లీనంకాకుండా దూరంగా వుండి రాజకీయ పరిణామాలను గమనించే పరిశీలకులుగా వ్యవహరించాలని ఆయన సూచించారు.

భారతదేశం ఒకనాడు గొప్పదేశముగా పేర్కొనబడినది. ప్రపంచముతోని యితర దేశాల స్థాయిలో దీని నిరోజున పోల్చిచూచుకొంటే ఇప్పుడు చాలవెనుకబడి వున్నదత చెప్పకతప్పదు. భారని ప్రజా తమ దేశం వెనుకబడ్డదేశంగా వుండటానికి ఇష్టపడదు. దేశపురోగతికై వారు ప్రయత్నిస్తున్నారని చెప్పటానికి మనము నిర్విఘ్నంగా అమలుజరుపుకొన్న రెండవ పంచవర్ష ప్రణాళికలే ప్రత్యక్ష నిదర్శనాలు. త్వరలో 3 వ ప్రణాళిక ప్రారంభము కాబోతున్నది. దేశం ప్రగతి పథకంలో పురోగమించగలదన్న దృఢ విశ్వాసముతోను ఆకాంక్షతోను యీప్రణాళికలను నిర్వహించుటంలో జరుగుచున్నదని శ్రీసంజీవరెడ్డి వివరించారు.

భాషా వివాదాలతో దేశాన్ని చీకాకు పరచటం తగదని యీవివాదాలకు యిటీవల ఒక పునాది యేర్పడిందని కాంగ్రెసు అధ్యక్షులుఅన్నారు. భారత రాజ్యాంగంలో పేర్కొనబడ్డ 14 భాషలలో ప్రతి ఒక్కటి ప్రాముఖ్యము కలిగివున్నదే. ఇప్పుడు దేశములో యేర్పడిన మొదటి ప్రమాదమల్లా ప్రతిభాషకు దానివ్యక్తిగతప్రాంతాలుఏర్పడాలనే రెండవప్రమాదాన్ని ఆలోచిస్తే కులతత్వం. దీని దృష్ట్యా దేశం గతంలో విభజనకుగురిఅయినది. మరల అది పునరావృతం కావడానికి యెవరు యిష్టపడరు హిందూ ముస్లింతగాదాలు సర్దుకున్నాయి; కాని విషఫలితాలుగా చెప్పతగిన కుల మత భాషాతత్వాలు బాగా విజృంభిస్తున్నాయి. నేడు భారతదేశములో ఆహ్లాదకరమైనవాతావరణంలో లేదనడానికి ఒక ప్రక్క పాకిస్తాన్ బెదిరింపులు మరో ప్రక్క చైనా దురాక్రమణదారుగా రూపొందటమే ప్రబల కారణం. ఈపరిస్థితులనుండి తట్టుకోవడానికి భారతదేశ సుస్థిరతకు ప్రతి వ్యక్తి ఐక్యతను పాటించటం ఆదర్శముగా పెట్టుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రెండు వర్గాలకు చెందిన ప్రపంచ రాజ్యాలలో ఇన్ని అభిప్రాయ భేదాలు తలెత్తినా అవి భారత దేశముతో మిత్రభావంతో వ్యవహరిస్తున్నందుకు తమకు ఆనందంగావున్నదని శ్రీసంజీవరెడ్డి అన్నారు. విద్యార్థులు రేపటి దేశ నిర్మాతలన్న భావాన్ని గుర్తించి పెద్దలు వీరితో సంబంధాలను నెంచుకోవలసిన అవసరమున్నదని అభిప్రాయాన్ని కాంగ్రెస్ అధ్యక్షులు వ్యక్తంచేశారు. రాష్ట్రఆర్థిక మంత్రి శ్రీకాసుబ్రహ్మానందరెడ్డిసభకు అధ్యక్షత వహించారు.

విద్యార్థిసంఘఅధ్యక్షుడు శ్రీచెన్నారెడ్డి కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ సత్వలేకర్ అతిథులకు స్వాగతం చెప్పారు.

పెట్టుబడికి తగిన లాభమొసంగునట్టి సదవకాశము

గొప్ప వేలం అమ్మకం

నగరములో ప్రముఖ వ్యాపార కేంద్రమైన సుల్తాన్‌బజార్‌లో హన్మన్‌గంజ్ సిమెంట్‌రోడ్డు ప్రక్కన ఒకటి, రెండంతస్తులు 11 భాగములు గలిగినట్టి బంగ్లాను.

7-9-1961 గురువారం ఉ॥ 11-00 గం. వేలం వేయబడును. పై భవనమును 11 విడిభాగములుగా చేయబడి వీటిలో షాపులు, నివాస గృహములు, గోదాములకు తగియున్నట్టి వాడిన ఎక్కువపాటదారు పేర అమ్మబడును.

వివరములుగల కరపత్రములు పంచిపెట్ట బడుచున్నవి.

జె. మూసా అండ్ సన్స్, ఆక్షనీర్స్

దివాన్‌దేవిడి, హైద్రాబాద్.

ఫోన్: 6111

వేలం ప్రకటన

కరీంనగర్ సబ్‌జడ్జి కోర్టులో

E. P. No. 26/54

In

O. S. No. 154/39 F.

కొమరవల్లి బాలరాజు ..... వాది.

వెనిశెట్టి వీరమల్లు పొతి, కమార్డు, వెనిశెట్టి మురితింజయం ..... ప్రతివాది.

యీ నెంబర్‌లోని ప్రతివాది తాల్కు పుప్పల గ్రామం, తాలూకా హుజూరాబాద్‌లోని బ్లిస్‌జిన్నింగ్ ఫ్యాక్టరీ ఇంజన్‌తోసహా మరియు కోటా స్థలం, కోర్టువారు 5-10-1961 తేదిన వేలం వేయుచున్నారు. కావలసినవారు సవాలుచేసి తీసికోవచ్చును. ఆస్తి వివరములు కోర్టులో కాని, అడ్వొకేట్‌గారి ఆఫీసులోనైన తెలుసుకోవలెను.

కరీంనగర్ 24-8-1961

పి. ప్రకాశరావు B. Sc. LL. B. అడ్వొకేట్

మావద్ద దొరకు గ్రంథములు

విఖ్యాత కవీశ్వరుడు, రాజకీయవేత్త, భక్తాగ్రేసరుడు

శ్రీమాన్ ఆత్మకూరి గోవిందాచార్య విరచిత "గోవింద రామాయణము" నిర్వచనకావ్యము

ఎల్లరు చదివి ఆనందింపగల మృదు మధుర శైలి, భక్తిరసము

(1) గోవిందరామాయణము — సీతాకళ్యాణము (బాలకాండ) (డెమ్మీసైజు 187 పేజీలు) — రూ. 3 మాత్రమే

(2) గోవిందరామాయణము — సీతావియోగము (ఉత్తరకాండ) (డెమ్మీసైజు 129 పేజీలు) — రూ. 3 మాత్రమే

భవాని భట్టాచార్య విరచిత

(3) సోమెనీ హంగర్సు - నవల (తెలుగు అనువాదము) డెమ్మీసైజు 311 పేజీలు (పోస్టేజి వేరే) — రూ. 2-00

చైతన్యవంతమైన మహాయుగంలో తెలుగువారి సాంఘిక జీవితానికి ప్రతిబింబం

శ్రీ పోరంకి దక్షిణామూర్తి: (నవల) **నివేదన** — రూ. 2-00

మేనేజరు,

గోలకొండ పత్రిక

బషీర్‌బాగ్‌రోడ్, హైదరాబాద్.

ఆయుర్వేద సమగ్రతకు ధాన్వంతరీయ కర్మ

పునరుద్ధరించబడాలని పరిషత్ రజతోత్సవసభలో శ్రీ రఘూత్తమాచార్యుల ఉద్బోధ

రాజమండ్రి, ఆగస్టు 28

రాజమహేంద్రవరంలో యీ నెల 26 న ఆంధ్ర ఆయుర్వేద పరిషత్ రజతోత్సవ సభలు శ్రీ ధన్వంతరి రఘూత్తమాచార్యులవారి అధ్యక్షతన జరిగాయి.

శ్రీ రఘూత్తమాచార్యులుచేసిన ప్రసంగంలో ఇలాఅన్నారు: ఆయుర్వేదము వేదభాగమగుటచే నపౌరుషేయము మరియు అత్రి భరద్వాజాది ఋషులకు ఇంద్రునిచే నుపదేశింపబడి మానవులకు సంక్రమించుటచే నది దివ్యవిజ్ఞానము. అందులోని పద్ధతులు, దోషదూష్యాది విజ్ఞానము సహేతుకమగు తర్కము ననుసరించినవూ, ద్రవ్యగుణ విజ్ఞానము ఆర్షదృష్టమును, దేవతా ఉపదేశమును అగును ప్రత్యక్ష ప్రమాణముచే తత్వాతత్వాన్ని ఋషులు నిర్ధారణకు తెచ్చుకొనిరి. అందుచే ప్రత్యక్ష, అనుమాన ఆగమ సిద్ధమగు వైద్యశాస్త్రము ఇది. ఇది దీర్ఘం జీవితశాస్త్రము. ఆయువు స్వరూపమును తెల్పును. "హితాహితం సుఖం దుఃఖం ఆయుస్తస్య హితాహితం, మానంచ తచ్చ యత్రోక్తం ఆయుర్వేద స్సఉచ్యతే" అని చరకీయ నిర్వచనము. అది హేతు లింగ ఔషధమనెడి త్రిస్కంధ శాస్త్రము. మరియు స్వస్థ ఆతుర పరాయణమయినది. అనగా స్వస్థులను ఊర్జస్కరము జేయునదియు ఆతురులకు రోగపరిహారము జేయునదియుగాన ఇది అమృతతుల్యమగు జ్ఞానము. అందుకే చరకుడు "ఆయుర్వేదో అమృతానాం అన్యతమః" అని యుద్ఘోషించెను ఆయుర్వేదము అష్టాంగమనునది సర్వవిదితమయిన విషయము అందు ఇక్కాలమున రూఢిలో కుంటువడిన అంగములు, శల్యతంత్రము, శాలాక్యము, రసాయన విధానము. శల్య శాలాక్యములు పాశ్చాత్య వైద్యమున నిటీవల అధికముగా వెలుపొందినవి. అద్భుతమైన శల్యకర్మలు, శాలాక్య కౌశలములు ప్రదర్శించుచున్నారు. సుశ్రుతుని కాలమున ఆయుర్వేదమున గూడ అద్భుతశల్య చికిత్సలు తెలిపియున్నారు. భోజునివాటికి గూడ, మనధన్వన్తరులు భోజరాజు మూర్ఛయందు పడియుండ నతని మెదడును తెరచి యందలి శల్యోద్ధరణ మొనర్చి యతనిని స్వస్థుని జేసిరి. తరువాత కాలమున శల్యశాస్త్రము కుంటువడి, తుదకు వ్రణచికిత్సలగూడ జేయలేనంత దురవస్థకు వచ్చినది. కావున నిప్పుడు మరల శల్యశాస్త్రము నుద్ధరించి ఆధునిక ఉపకరణముల, సమ్మోహినీ ద్రవ్యముల సహాయము తీసికొని గొప్ప ధన్వన్తరులు బయలుదేరవలెను. రక్తదుష్టిని గలిగించనిరీతి, ఆధునికమోలేక పాలనీనమో అగు రక్తదోషహరుల సవిధానములను రూఢికిదెచ్చి వ్రణదూషణము, శల్యోద్ధరణము ఛిద్రాంత్రములు మూత్రాశ్మరులు, గుల్మములు ఇత్యాది వ్యాధులయందు ధాన్వన్తరీయకర్మజేసి ఆయుర్వేదమున కుంటువడిన శల్యశాస్త్రమును ఉద్ధరించవలెను.

అట్టి పరిణామమునకే పరిషత్తు కృషిసలుపవలెను. విజయవాడ యందొక చికిత్సాకేంద్రమును స్థాపించి, అందు శల్యకర్మ ఆయుర్వేద వైద్యులచే జేయించి, ప్రజలలో ఆయుర్వేదశాస్త్రముయెడ గౌరవ విశ్వాసముల నంపాదించుకోవలెను. అట్లే రసాయన విధానములను, పంచకర్మ సంశోధన విధానములను, శాస్త్రోక్తముగజేసి, ఆతురులకు ఆరోగ్యమును దీర్ఘజీవితమును కలిగించి, ఆయుర్వేద వైశిష్ట్యమును రుజువు పరచ వలెను. రసాయన ద్రవ్యములగు, ఆమ్లకము, హరీతకి, భల్లాతకము, యష్టిమధు, అశ్వగంధ, ఇత్యాది సులభములగు వాటి యుపయోగమును, స్నేహస్వేద, వమన విరేచన వస్తికర్మల సులభ ఆచరణ విధానములను, జన సామాన్యమునకు ప్రచరించి రూఢియందు తేవలెను.

ఇట్టి ప్రణాళి నెరవేర్పుటకు పరిషత్తు అధీనమున నొక చికిత్సాకేంద్రము జరుపబడవలెను. దానియందలి సౌకర్యములను సిద్ధినిబట్టి ఆయుర్వేదమున ప్రజల విశ్వాస గౌరవములు ఆదరణము హెచ్చగును. ప్రభుత్వపు సహాయముకూడ లభించుటలో సందేహములేదు. నిపుణులగు వైద్యులుగ విద్యార్థులు తయారగుదురు. ఇట్టి కేంద్రమును రాజమండిరమునగాని, విజయవాడలోగాని స్థాపించుట అత్యవసరము. దేశములోని వైద్యులు, వైద్యకపార్మసీలు ఆయుర్వేదాభిమానులగు ధనవంతులు ముందుకు వచ్చి యీ కార్యము సిద్ధించుటకు తోడ్పడాలని కోరుతున్నాను.

ఇటీవలహైద్రాబాదునమనఆరోగ్య మంత్రి యగు శ్రీ పి. వి. జి. రాజు గారు "ఆయుర్వేదము ఇప్పటి స్థితిలో రాష్ట్రీయ వైద్యము కానేరదు. అది అనేకాంగములయందు అసంపూర్ణమగుటచే మన రాష్ట్రీయ జీవనమునకు, రోగనివారణకు పర్యాప్తము కాదు. కాబట్టి ఆధునిక వైద్యము అనబడు పాశ్చాత్య వైద్యమే ఆదరణీయము. కాని ఆయుర్వేదమును తగురీతిని పోషించగలము" అని వక్కాణించిరి. దీని సత్యమును మనము ఒప్పుకొనక తప్పదు. కాయచికిత్స యొక్కటి తప్ప మరియితర అంగములలో ఆయుర్వేదము అసంపూర్ణము. ఆధునిక జీవనము ప్రతిదినము యాంత్రిక సహాయముచే నూతనరూపముదాల్చుచున్నది. ప్రయాణ సౌలభ్యములు, జీవన సౌకర్యములు, ఆహారోత్పత్తి, ఇవిఅన్నియు యంత్రాధీనములు. కర్మాగారములలో పనిచేయు కార్మికుల జీవితమున విరామమనునది లేదు. అనేకములగు ఆఘాతములచేవారు పీడితులగుదురు. అట్టియెడ శల్య శాస్త్రము ఆతురోగ నివారకములగు విధానములు, యోగములు, అనివార్యములు. ఆయుర్వేదం ఇట్టి యాంత్రిక యుగమున తనశక్తిని రూపమును విస్తృతమొనర్చికొని భారతభూమియందు రాష్ట్రీయ వైద్య స్థానమును ఆక్రమించురీతి, ఈపరిషత్తు ఉద్దేశించి తన కార్యకలాపములరూపొందించవలెను."

భిషగ్రత్నడా॥ అచంట లక్ష్మీపతి సభలను ప్రారంభిస్తూచేసినప్రసంగంలో ఆయుర్వేదాభివృద్ధికై యింతవరకు సంస్థ ద్వారా జరిగిన కృషిని సమీక్షించారు.

పరిషత్తు ఆయుర్వేద వైద్యవృత్తి పరీక్షలను నిర్వహిస్తున్నదని వీటిలో ఉత్తీర్ణులైన ఈ వైద్య విద్యార్థులుతమ పేర్లను రిజిష్టరు చేయించుకొనుటకు రాష్ట్రప్రభుత్వ మంగీకరించిందన్నారాయన. గురు కులముల ద్వారా ఆయుర్వేదాభివృద్ధికి యీ పరీక్షలు దోహదంచేస్తాయికాబట్టి వీటిని ఆయుర్వేద వైద్యులంతా ప్రోత్సహించి ప్రజాభిమానాన్ని పొందటానికి కృషి చేయాలి ప్రజారోగ్య రక్షణకై ఆయుర్వేద వైద్యులు పంచాయతీ రాజ్యంలో నిర్వహించవలసిన కార్యక్రమం చాలా వున్నదని దానికై తెలుగునాడులో ఆయుర్వేదం దినదినాభివృద్ధిచెంది ఆ చంద్రతారార్కముగా విలసిల్లి ప్రజానీకాని కది ఉపయోగపడుటకు యీ వైద్య, అభిమానులు వైద్యులు కృషి చేయాలని శ్రీ లక్ష్మీపతి విజ్ఞప్తి చేశారు.

ఈ సందర్భములో జరిగిన విద్వద్వైద్య పరిషత్ సమావేశాన్ని డా॥ అచంట లక్ష్మీపతి ప్రారంభించారు.

రాష్ట్ర ఆయుర్వేద పట్టభద్రులసభ

నిన్న జరిగిన రాష్ట్ర ఆయుర్వేద పట్టభద్రుల ద్వితీయ వార్షిక సభకు అధ్యక్షత వహిస్తూవైద్యాచార్య శ్రీ ప్రతివాది భయంకరం శతరోపాచార్యులవారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యాగురువులను తయారు చేయుటకు ప్రతిరాష్ట్రమున ప్రత్యేక కళాశాలలు నెలకొల్పి క్రమబద్ధమగుఒకే పాఠ్య విధానాన్ని రూపొందించాలన్నారు. వివిధ దేశభాషలలో వున్న ఆయుర్వేదగ్రంథములన్నిటిని గ్రహించి క్రోడీకరించి ప్రాచీన తంత్రముల శుద్ధ ప్రతులను తయారుచేయించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఆయన విజ్ఞప్తిచేశారు. అన్నిఉపకరణములతో జిల్లా స్థాయిని ఆయుర్వేద వృత్తి విద్యాసంస్థలను నెలకొల్పాలని అష్టాంగ విభాగములను పునరుద్ధరించి అభివృద్ధి చేయుటకయి యీ సంస్థల కనుబంధంగా పరిశోధనాలయాలను వాటి నిబ్బందిని యేర్పాటుచేయాలని ప్రభుత్వానికి ఆయన సూచించారు.

పరస్పర వర్గ ద్వేషభావములకు స్వస్తిచెప్పి వ్యక్తిత్వమును, గౌరవమును, శాస్త్రజ్ఞానమును, కర్మవదాన్యమును పెంపొందించుకొనుచు అవసరమైనపుడు సర్వస్వమును ఆయుర్వేదాభివృద్ధికై అంకితమొనర్చుటకు సంసిద్ధులై వుండాలని సభాధ్యక్షులు ఆయుర్వేద పట్టభద్రులకు హితవు చెప్పారు.

అనంతరం, శ్రీరామమోహన ఆయుర్వేద కళాశాల పట్టభద్రుల 9వ సమ్మేళనము శ్రీ ఎ. శ్రీరామమూర్తి అధ్యక్షతన జరిగింది.

నేపాల్ రాజు స్థానే ప్రిన్స్ హిమాలయ వీరవిక్రమపాదేవ నామినేషన్

ఖాట్మండు, ఆగస్టు 28

బెల్‌గ్రేడ్‌లో జరిగే తటస్థరాజ్యాల శిఖరాగ్ర సమావేశానికి హాజరయ్యేనిమిత్తం నేడు బయలుదేరుతున్న నేపాల్ రాజు మహేంద్ర తన స్థానే రాజకార్యాల్ని నిర్వహించడానికి తన రెండో సోదరుడు ప్రిన్స్ హిమాలయ వీరవిక్రమ పాదేవను నామినేట్ చేశారు. మహేంద్ర రాజు తరువాత నేపాల్ రాజసింహాసనానికి వారసుడైన రాకుమారుడు వీరేంద్రకూడ మహేంద్ర వెంట బెల్‌గ్రేడ్ వెళ్తున్నారు.

(మొదటి పేజీతరువాయి)

ఈ సూచన నాకేమాత్రం అంగీకారయోగ్యంగా లేదు. ఇది మనరాజ్యాంగానికి అనుకూలమయినసూచనకాదు. పైగా పంజాబులో ఈ యేర్పాటువల్ల అసాధారణపరిస్థితులు ఏర్పడుతాయి. ఇందువలన పంజాబులో మూడుశాసనసభలు పనిచేస్తున్నట్లవుతుంది అని శ్రీ నెహ్రూ అన్నారు.

దేశమంతటా భాషాప్రాతిపదికపై రాష్ట్రాల పునర్నిర్మాణం జరిగిందిగాని ఒక్క పంజాబులోనే ఆ భాషా ప్రాతిపదిక అనుసరింపబడలేదన్న వాదనను ఆయన ఖండించారు. ఏ రాష్ట్రంకానీగాక ఏకభాషా రాష్ట్రంకాదు ఏరాష్ట్రముకన్నగానీ పంజాబు రాష్ట్రం సమగ్రమయినది సమరసవాతావరణంకలది. భాషారాష్ట్రాల సిద్ధాంతాన్ని ఒకవేళ అమలుపరచడంఆమోదింపబడినప్పటికీ ఆ సిద్ధాంతాన్ని గరిష్టస్థాయి వరకూ అమలుపరచజూడడం అసాధ్యమేకాక ఒకొక్కప్పుడు ప్రమాదకరం కూడా అని శ్రీ నెహ్రూ హెచ్చరించారు. సిద్ధాంతరీత్యాఆలోచిస్తే కేవలంభాషా రాష్ట్రాలే యేర్పాటు చేయాలంటే భారతదేశమంతా ముక్కముక్కలై పోతుంది అని శ్రీ నెహ్రూ పేర్కొన్నారు.

ప్రొ॥ ముఖర్జీ ప్రతిపాదనపై పంజాబీసూబా సమస్యను రేపు లోకసభలో చర్చించడానికి స్పీకర్ సమ్మతించారు రేపు సాయంత్రం 4 గంటల తరువాత ఆచర్చ జరుగుతుంది.

తెలుగుసాహిత్యానికి విశ్వసాహిత్య స్థానం

ఆంగ్లంలోకిఅనువాదకృషి అవిరళంగాసాగాలని ఆంధ్ర విశ్వసాహితి సభలో పెద్దల ఆకాంక్ష

(మా విలేఖరి)

హైదరాబాద్, ఆగస్టు 28

కేరళలో విజయవంతముగా నిర్వహింపబడుతున్న రచయితల సహకార సంఘం తీరులోనే ఆంధ్రప్రదేశ్‌లో కూడా రచయితల సహకార సంఘం ఏర్పాటు కావాలని ఉత్తరప్రదేశ్ గవర్నర్ డా॥ బి. రామకృష్ణరావు నిన్న సాయంత్రం కృష్ణదేవరాయ ఆంధ్ర భాషానిలయములో జరిగిన సాహిత్యసభలో పునరుద్ఘాటించారు.

క్రిందటేడు తాను నవ్య సాహితీ సమితి ఆధ్వర్యానజరిగిన అఖిలభారత తెలుగు రచయితల ప్రథమ మహాసభకు అధ్యక్షత వహిస్తూ కూడా యిదే కోరికను వెల్లడించి ఉన్నానని డా॥ రామకృష్ణరావు ప్రస్తావించారు.

"ఆంధ్రవిశ్వసాహితి" ఆధ్వర్యాన ప్రకటింపబడే "యూనిలిట్" (ఆంగ్లం) "విశ్వసాహితి" (తెలుగు) త్రైమాసిక పత్రికల తొలిసంపుటాలకు నిన్న డా॥ రామకృష్ణరావు ఆవిష్కరణోత్సవము నిర్వహించారు. శ్రీ అబ్బూరి రామకృష్ణరావు స్వాగతమిచ్చారు. సమావేశానికి ప్రొఫెసర్ గోకక్ అధ్యక్షత వహించారు.

ఆంధ్ర విశ్వసాహితి అధ్యక్షుడు శ్రీ పోతుకూచి సాంబశివరావు సంస్థ ఆశయాల్ని వివరించారు. ఉత్తమ తెలుగురచనల్ని ఇంగ్లీషులోకి హిందీలోకి వీలున్నంతవరకు ఇతర భాషలలోకి తర్జుమాచేసి విదేశీరచనల్ని మన భాషలలోకి అనువాదంచేయించే లక్ష్యముతో ఆంధ్ర విశ్వ సాహితి సాహసోపేతమయిన కృషికి పూనుకున్నదని ఆయన తెలిపారు.

డా॥ బి. రామకృష్ణరావు ప్రసంగిస్తూ దేశ పారిధిక సమైక్యత, సమగ్రతల సాధనకు సాహిత్యంద్వారాచేయదగిన కృషి ఎంతైనా ఉన్నదన్నారు. పరస్పర సమన్వీలనానికి సాహిత్య ప్రక్రియ తగినదనీ యీనాడు భారతవాణి సర్వప్రజలకూ వినిపించవలసిన అవసరం ఉన్నదనీ ఆయన పేర్కొన్నారు. భౌతికతా దృక్పథంతో కూడిన ప్రపంచానికి భారతీయ కవితాధార అవగాహన కావడానికి ఆంధ్ర విశ్వ సాహితివంటివాటి కృషి ప్రోత్సహింపబడాలన్నారు, ఆయా భాషలవారే విదేశీ రచనల్ని అనువాదం చేయాలన్న నియమమేమీ లేదనీ టాగూరు తన రచనల్ని తానే ఆంగ్లంలోకి తర్జుమాచేసి విశ్వకవి కాగలిగాడనీ డా॥ రామకృష్ణరావు ప్రస్తావించి సభలో కూర్చున్న శ్రీ దేవులపల్లికృష్ణశాస్త్రి, శ్రీ కాటూరి వేంకటేశ్వరరావు, శ్రీ అబ్బూరి రామకృష్ణరావుల నుద్దేశించి వీరుకూడా తమరచనల్ని ఆంగ్లంలోకి తరుమా చేయవలసిన అవసరాన్ని పేర్కొన్నారు. ఆంగ్లభాషకూడదన్న జాతీయభావమునకూ సాహిత్యదీపికా ప్రసారానికై ఆంగ్ల భాషా వినియోగానికి ఏమీ వైరుధ్యం లేదని కూడా ఆయన ప్రస్తావించారు. ముందుగా ప్రభుత్వ ధనసహాయాన్ని అర్థించక కొంత కృషి చేసి సొంతబలంమీద నిలబడాలని ఆంధ్ర విశ్వసాహితి తలపెట్టిందని శ్రీ సాంబశివరావు తమ ప్రసంగంలో పేర్కొన్న విషయం ప్రస్తావించి యీ లక్ష్యం శ్లాఘనీయమన్నారు. ప్రతిపనికీ ప్రభుత్వ సహాయాన్ని అర్థించడాన్ని డా॥ రామకృష్ణరావు నిరసించారు.

ప్రొ॥ గోకక్ మాట్లాడుతూ నవభారతవాణి యావత్ప్రపంచానికీ వినిపించవలసిన తరుణమిది అనీ భారత దేశ రచయితలు ఏమి ఉద్బోధిస్తున్నారో తెలుసుకోవాలన్న కుతూహలం కనబరిచే విదేశస్థులకు ఆంధ్ర విశ్వసాహితి కృషి ఎంతో దోహదపడుతుందనీ అన్నారు. ఆధునాతన కావ్యాలేకాక ప్రాచీన కావ్యాలు కూడా ఇంగ్లీషులోకిఅనూదితంకావాలనీ యీకృషి నిర్విరామంగా దీక్షతో సాగిస్తే తెలుగు సాహిత్యం కూడా విశ్వసాహిత్య స్థానం పొందగలదని ఆశిస్తున్నాననీ శ్రీ గోకక్ అన్నారు.

శ్రీ రఘురామారావు వందనసమర్పణ చేశారు.

11 శాసనసభ స్థానాలకు జనసంఘం పోటీ

జనగామ, ఆగస్టు 28

జనసంఘం వచ్చే ఎన్నికల్లో 11 స్థానాలకు పోటీచేస్తుందని, ముగ్గురు స్వతంత్రులను బలపరుస్తుందని తెలిసింది. జనరల్ ఎన్నికలలో తమపార్టీకి విజయం చేకూర్చుకొనేందుకై పార్టీ నాయకులు గట్టి ప్రయత్నాలు చేయుచున్నారు. తెలంగాణ జనసంఘనాయకుడు శ్రీ ఏ. లక్ష్మీనారాయణ, హైద్రాబాద్ జనసంఘ కార్యదర్శి శ్రీ వి. రామారావు యీ మధ్యే జనగామను దర్శించారు.

లఖ్నోకు డా॥ బి. రామకృష్ణారావు ప్రయాణం

హైద్రాబాద్, ఆగస్టు 28

ఉత్తరప్రదేశ్ గవర్నర్ డా॥ బూర్గుల రామకృష్ణారావు గతసాయంత్రము రైలులో ఢిల్లీ వెళ్ళారు. అచటి నుండి ఆయన లఖ్నోచేరు కుంటారు.

—...—

పాట్నా, ఆగస్టు 28

బిహార్‌లో ఈనెల మొదటి వేదీ వరకు 7 జిల్లాలలో కలరావల్ల 3092 మంది చనిపోయారు. ఈ వ్యాధి 90158 మందికి సోకిందని అధికార సమాచారము తెలుపుతున్నది.

లేఖిని

కాంగ్రెస్ టికెట్లకై హరిజన క్రైస్తవుల పోటి

ఆర్యా!

హరిజనులు అనేక విషయాలలో వెనుకబడిఉన్నమాట లోకవిదితము. అందుకని హరిజనులకు కొన్ని ప్రత్యేక నియోజకవర్గములు రాజ్యాంగ చట్టం ప్రకారము నిర్ణయించినారు.

1962 లో రానున్న శాసనసభ యెన్నికలకు కాంగ్రెస్‌పార్టీ తరఫున నిలబడుటకు మతము మార్చుకొని క్రైస్తవులైన హరిజనులు పలువురు కాంగ్రెస్‌పార్టీకి డిపాజిటు కట్టి నామినేషన్ పత్రాలు దాఖలుచేసి కొనియున్నారు. ఇంటిలో భార్యపిల్లలు, తల్లి దండ్రులు అంతా క్రైస్తవులే. కానొక్కడే ఎం.ఎల్.ఏ. సీటుకొరకు హిందూ మతములో చేరినవారున్నారు. ఇందుకు కాంగ్రెస్ పెద్దలు కొందరు దోహదమిచ్చుచున్నారు,

కాంగ్రెస్ ఎలక్షన్ కమిటీవారు హరిజనసీట్లు హరిజన క్రైస్తవులకు యివ్వక హిందువులైన హరిజనులకు యివ్వవలసినదని కోరుచున్నాను.

నక్కా చినవెంకయ్య,

ప్రధాన కార్యదర్శి.

అం॥ ప్ర॥ హ॥ గి॥ క్రై॥ వెనుకబడిన తరగతుల వసతిగృహముల మేనేజర్ల ఎసోసియేషన్.

తేది: 26-8-61. ఏలూరు.

రాకపోకలు

ప్రణాళిక శాఖామంత్రి శ్రీ పెడతల రంగారెడ్డి 1961 సెప్టెంబరు 4 వ తేదీన ఉదయం 10-5 గంటలకు మద్రాసు వెళ్తారు. తరువాత బొమ్మసముద్రం, చిత్తూరు, చంద్రగిరి, తిరుమల, కోడూరు, రాజంపేటలలోపర్యటించి సెప్టెంబరు 7 వ తేదీన సాయంత్రం 4-35 గంటలకు హైద్రాబాదు తిరిగివస్తారు.

వార్తాపత్రికలపుటలు ధరలచట్టం

న్యూఢిల్లీ, ఆగస్టు 28

1956 సంవత్సరపు వార్తా పత్రికల ధర మరియు పేజీల చట్టాన్ని పొడిగించేందుకై నేడు లోకసభలో సమాచార బ్రాడ్‌కాస్టింగ్ మంత్రి ఒకబిల్లు ప్రతిపాదించాడు. ఈ చట్టానికి వచ్చే నెల 6 వ తేదీతో కాల దోషం పట్టనున్నందున ఈ బిల్లు ఆవశ్యకత ఏర్పడింది.

సవరణ

28-8-61 సోమవారం నాటి పత్రిక 4వ పేజీ మొదటి కాలంలో ప్రకటించిన నోటీసులో విక్రయ దస్తావేజు అమలు తేది. 1961 నవంబర్ 27 అని యున్నట్టి దానిని 27-9-1961 అని సవరించుకోగలరని మనవి.

నేడే చూడండి!

యస్. డి. నారంగ్స్:

మోడర్న్ గర్ల్

తా: ప్రదీప్‌కుమార్, సయీదా ఖాన్, నళినీ ఛోంకర్, జానీవాకర్.

సంగీతం: రవి.

వసంత్ - హైద్రాబాద్.

3 ఆటలు: 3-30, 6-30, 9-30

అజంతా - సికింద్రాబాద్.

3 ఆటలు: 3-30, 6-30, 9-30.

మూవీస్ ప్రైవేట్ లి., విడుదల.

తదుపరి మార్పు:

భారత నారీలోకమునకు ముక్తిమార్గమొసంగు మహత్తర పౌరాణిక చిత్రం

విఠల్ ప్రొడక్షన్స్

వరలక్ష్మీవ్రతం

(తెలుగు)

నిర్మాత, దర్శకుడు: బి. విఠలాచార్య

తా॥ కాంతారావు, రాజనాల, బాలకృష్ణ, ముక్కామల, సత్యనారాయణ, కృష్ణకుమారి, మీనాకుమారి, ఆదోనిలక్ష్మి, అన్నపూర్ణ.

దీపక్ హైద్రాబాద్ — **చిత్రా** సికింద్రాబాద్ — **మార్కండేయ** వరంగల్

—పూర్ణా పిక్చర్స్ విడుదల.

గోలకొండ పత్రిక చందా రేట్లు

సంవత్సరమునకు	...	రు. 27/-
అర్ధ సంవత్సరమునకు	...	రు. 14/-
మూడు నెలలకు	...	రు. 7/
ఒక పత్రిక వెల		7 నయా పైసలు.

మూడు నెలలకు తక్కువకాలము చందా తీసుకొనబడదు.

మేనేజరు,

గోలకొండ పత్రిక.

రచయితలకు సూచన

పుస్తకములను తప్పులులేకుండ దిద్ది, సరసమైన ధరకు చక్కగా అచ్చువేసి, వాయిదా ప్రకారము ఇచ్చెదము. ఈ సదవకాశమువలన లాభము పొందండి.

మేనేజరు

గోలకొండ పత్రిక,

హైదర్‌గూడా రోడ్, హైద్రాబాద్.

Edited Printed and Published by N. Narotham Reddy M. A. for the Golkonda Publication Ltd at the Golkonda Printing Press Hyderabad A. P.